




www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 28 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 162 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## యాదాద్రీశుడి సేవలో గవర్నర్ జిష్ణుదేవ్

ఘనంగా స్వాగతించిన ఆలయ అధికారులు



## సెప్టెంబర్17 నుంచి పదిరోజుల పాటు

# ప్రజాపాలన

- -హెల్త్, రేషన్ కార్డుల కోసం వివరాల సేకరణ
- -ప్రజల హెల్త్ ప్రొఫైల్ తయారీకి నిర్ణయం
- -గోషామహల్‌లో కొత్తగా ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం
- -సీజనల్ వ్యాధుల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి
- -అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఆగస్ట్ 27(అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఏర్పాటైన కొత్తలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించిన సర్కార్.. ఇప్పుడు మరో దరఫా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించేందుకు సిద్ధమైంది. రేషన్ కార్డు, హెల్త్ కార్డుల కోసం వివరాలు సేకరించనుంది. పూర్తి హెల్త్ ప్రొఫైల్‌తో రాష్ట్రంలో ప్రతి పౌరుడికి హెల్త్ కార్డు మంజూరు చేయాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులను సన్నద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకుమంగళవారం నాడు స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టీవ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ)పై అధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ భేటీలో అధికారులకు సీఎం కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి పది రోజుల పాటు మరోసారి ప్రజాపాలన కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇకపై రేషన్ కార్డులు, హెల్త్ కార్డులకు లింక్ ఉండదని, వేర్వేరుగా కార్డులు జారీ చేస్తామని సీఎం చెప్పారు. ప్రజా పాలనలో ప్రతి కుటుంబం నుంచి

## కర్ణాటకలో మరొకసారి

# కుర్చీలాట

-సిద్దరామయ్యను దించే ఎత్తులు -అస్థిరపరిచే కుట్రలో బిజెపి
-చాపకింద నీరులా యత్నాలు



**బెంగళూరు,ఆగస్ట్27(అక్షరం న్యూస్)**
: కర్ణాటకలో మరొకసారి సిఎం పదవి కోసం కుర్చీలాట మొదలైంది. గవర్నర్‌ను ఉపయోగించి బిజెపి చాపకింద నీరులా పావులు కదుపుతోంది. సిఎం సిద్దరామయ్య వరుస స్కాంలతో ఉక్కిరి బిక్కిరి అవుతూ ఉండడంతో కన్నడ రాజకీయం రసకందాయంలో పడింది. సిద్దరామయ్య ఎంతగా బలహీనపడితే డికె శివకుమార్ అంతగా బలపడతారు. తాను కోరుకున్న సిఎం కుర్చీని దక్కించుకుంటారు. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ సిఎం పదవిపై తొందరపడి నిర్ణయం తీసుకునే పరస్థితిలో కాంగ్రెస్ అధిష్టానం లేదు. ఎందుకంటే ఇది పార్టీలో తీవ్ర ప్రభావం చూపగలదన్న భయంలో ఉన్నారు. కర్నాటకలో ఏమాత్రం మార్పునకు మొగ్గు చూపినా దాని ప్రభావం వెంటనే తెలంగానపై పడుతుంది. ఇక్కడా మార్పు కోసం పోరాడేందుకు అనేకులు సిద్దంగా ఉన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు బెయిల్

### ఇడి, సిబిఐ కేసుల్లో బెయిల్ మంజూరు
### దర్యాప్తు పూర్తి కావడంతో బెయిల్‌కు అర్హురాలు
### సుప్రీం ద్విసభ్య ధర్మాసం వెల్లడి




**న్యూఢిల్లీ,ఆగస్ట్27(అక్షరం న్యూస్):**
మద్యం కుంభకోణం కేసులో నిందితురాలిగా ఉన్న ఎమ్మెల్సీ కవితకు ఎట్టకేలకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో గత ఐదు నెలలుగా తీహార్ జైలులో ఉన్న ఆమె విడుదల కానున్నారు. ఈ మేరకు సుప్రీం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది.

ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. కవిత తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, ఈడీ తరఫున ఏఎస్‌జీ వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం కవితకు బెయిల్ మంజూరు చేసింది. ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ ఇస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. బెయిల్ మంజూరుకు సుప్రీంకోర్టు మూడు ప్రధానమైన కారణాలు చెప్పింది. సీబీఐ తుది ఛార్జిషీట్ దాఖలు చేసిందని.. ఈడీ కూడా దర్యాప్తు పూర్తిచేసిందని పేర్కొంది. దీంతో ఇక నిందితురాలు జైలులో ఉండాల్సిన అవసరం లేదంది. మహిళగా కూడా పరిగణించాల్సి ఉందని అభిప్రాయపడింది. అందుకే బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ)ఈ ఏడాది మార్చి 15న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద అరెస్ట్ చేసినట్లు ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్ అప్పట్లో ప్రకటించారు. అరెస్ట్ వారెంట్‌తో ఆమె ఇంటికి వెళ్లిన ఈడీ అధికారులు తొలుత సోదాలు నిర్వహించి, మనీ లాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం విచారించి కవిత వాంగ్మూలం నమోదు చేశారు. ఆమె నుంచి ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కవితను తిహార్ జైలుకు తరలించారు. ఢిల్లీ మద్యం విధానంలో అక్రమాలు

# బిఆర్ఎస్ పాపాల చిట్టాలో సిఎంఆర్ఎఫ్

### చికిత్సలు..రోగులు లేకుండానే నిధులు కాజేత -తీగ లాగితే కదులుతున్న నేతల డొంక




**హైదరాబాద్, ఆగస్ట్ 27(అక్షరం న్యూస్):**
గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన పాపాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. కొన్ని సమస్యలను బిఆర్ఎస్ నేతలు స్వయంగా తెలియ చేసి తమ పాపాలను తామే బయటపెట్టుకుంటున్నారు. కెటిఆర్, హరీష్ రావులు లేవనెత్తుతున్న సమస్యలన్నీ కొత్తగా వచ్చినవి కావు. వారు ప్రస్తావించే అంశాలన్నీ

# అక్రమ నిర్మాణాల్లో ఎవరున్నా వదలం

### కూల్చివేతలు తప్పవన్న కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్,ఆగస్ట్ 27(అక్షరం న్యూస్):**
బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మాణాలు చేపడితే ఎవరినీ వదిలిపెట్టమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. హైడ్రాలో మెంబర్స్ గా మంత్రులు ఉన్నారు..అయినా సరే వారివి అక్రమనిర్మాణాలు అని తేలితే కూల్చేస్తామని హెచ్చరించారు. ఒవైసీకి చెందిన ఫాతిమా కాలేజీ, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి కాలేజీ ల పై చాలా ఫిర్యాదులు వస్తున్నాయి..ఇప్పటికే విచారణ ప్రారంభించామని అన్నారు. చెరువుల్లో నిర్మాణాలు చేసుకునేందుకు పర్మిషన్ ఇచ్చిన అధికారులను గుర్తించాం.. వారిని త్వరలోనే జైలుకు పంపుతామన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ను ప్రారంభించబోతున్నామన్నారు. హైడ్రా ఎవరికీ నోటీసులు ఇవ్వరు.. అక్రమంగా కట్టుకున్నారు అని విచారణలో తేలితే వెంటనే కూల్చివేస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.



## బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఖాయం

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్



## ప్రశాంతంగా గణేశ్ ఉత్సవాల నిర్వహణ

మట్టి విగ్రహాలనే వినియోగించాలి
సన్నాహక సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు




## అవును ..బిజెపిలో చేరుతున్నా!

జార్ఖండ్ మాజీ సిఎం చంపయ్ సోరెన్ వెల్లడి



# సెప్టెంబర్17 నుంచి పదిరోజుల పాటు ప్రజాపాలన



అందుకు అవసరమైన వివరాలను సేకరిస్తామన్నారు. రాష్ట్రమంతటా అన్ని గ్రామాలు, వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమానికి నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తూ, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈ సమావేశంలో పాల్గొన్నారు. హెల్త్ డిజిటల్ కార్డుల జారీకి ఎలాంటి పద్ధతి అనుసరించాలి... ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ను నమోదు చేసేందుకు ఏయే వైద్య పరీక్షలు చేయాలి.. గ్రామాల్లోనే హెల్త్ చెకప్ శిబిరాలు ఏర్పాటు చేయాలా... రాష్ట్రంలో ఉన్న లాబోరేటరీల సాయం తీసుకోవాలా...? వెంటనే పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. హెల్త్ డిజిటల్ కార్డుకు సంబంధించి ఫ్రాన్స్‌లో ఉత్తమమైన విధానం అనుసరిస్తున్నారని ఇటీవల విదేశీ పర్యటనలో తనను కలిసిన ప్రతినిధులు చెప్పారని, అక్కడ అనుసరించే విధానాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలకు, సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించేందుకు ఇకపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే హెల్త్ కార్డు ప్రామాణికంగా ఉంటుందని సీఎం అన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో పెరుగుతున్న కేసులపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాధులు రాకముందే తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్తో పాటు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో దోమల నిర్మూలనకు ఫాగింగ్, స్ప్రే ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని, ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు

చేయాలని సీఎం ఆదేశించారు. పని చేయని ఉద్యోగులను, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టే చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే వారిని సస్పెండ్ చేయాలని సీఎం హెచ్చరించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పని చేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే పోలీసు విభాగం, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సహకారంతో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని జిల్లాల్లోనూ కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు సీజనల్ వ్యాధులపై వెంటనే ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని, పలు గ్రామాలు, పట్టణాలకు వెళ్లి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. డెంగ్యూ, చికున్ గున్యా కేసులు నమోదైన ప్రాంతాలకు వెళ్లి కారణాలను గుర్తించాలని, అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే, హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్‌కు తరలించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందుకు సంబంధించి భూ బదలాయింపు కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆస్పత్రి నిర్మాణానికి ఆర్కిటెక్ట్‌తో డిజైన్లు రూపొందించాలన్నారు. వచ్చే 50 ఏళ్లను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రిని నిర్మించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డిజైన్లు ఉండాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ కనెక్టివిటీ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.



## కర్ణాటకలో మరొకసారి

# కుర్చీలాట

అయితే సిద్దరమాయ్య కేసులను దృష్టిలో పెట్టుకుని సిఎం పోస్టు కోసం కీలక నేతలు తెరవెనక మంత్రంగాలు మొదలుపెట్టారు. 'మూడా భూములు', 'వాల్మీకి కార్పొరేషన్', 'రాష్ట్ర వక్ఫ్ బోర్డు' ఇలా వరుస స్కాంలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న సిద్దరామయ్య సిఎం పదవి నుంచి దిగిపోవడానికి సిద్ధమైనట్టు వార్తలు వస్తున్నాయి. ఇదే సమయంలో సిద్దరామయ్యకు అధిష్టానం అండగా నిలవడంతో పెద్దగా ప్రభావం కనిపించడం లేదు. లేకపోతే ఈ పాటికి కర్నాటకలో రచ్చ మొదలయ్యేది. సిఎం పదవి కోసం పోటీ రాజకీయాలు జరుగుతున్నా..అధిష్టాన అండతో పెద్దగా బయటపడడం లేదు. గతంలో లాగా ఇప్పుడు కాంగ్రెస్‌లో ధిక్కార రాజకీయాలు తగ్గాయి. కాంగ్రెస్‌లో ప్రతి చిన్న నిర్ణయానికి అధిష్టాన నిర్ణయంపై ఆధారపడతారు కనుక సిద్దరామయ్య కూడా ఏ పనిచేసినా అధిష్టానం కనుసన్నల్లోనే పనిచేస్తున్నారు. అధిష్టానం చేతిలో కీలుబొమ్మలుగా వీరవిధేయత ప్రకటించినంత కాలం పదవికి ఢోకా లేదు. అయితే ఏ రాష్ట్రంలో అయినా ముఖ్యమంత్రి నిర్ణయాలను, వ్యక్తిగత స్వేచ్ఛా నిర్ణయాలపై నిఘా పెట్టి ఎప్పటి కప్పుడు అధిష్టానానికి కొందరు సమాచారం చేరవేస్తూనే ఉంటారు. కర్ణాటకలో తాజా పరిణామాలతో కనీసం 15 నెలలు కూడా కాకముందే సిఎం పదవి కోసం కుర్చీలాట మొదలైంది. సిఎం సిద్దరామయ్య వరుస స్కాంలతో ఉక్కిరిబిక్కిరి అవుతూ ఉండడంతో కన్నడ రాజకీయం రసకందాయంలోపడింది. ప్రస్తుతం ఇదే అదునుగా సిఎం పోస్టు కోసం కీలక నేతలు తెరవెనక మంత్రంగాలు మొదలుపెట్టారు. కర్ణాటకలో సిఎం మార్పు త్వరలోనే జరుగునున్నట్లు పరిస్థితులు తెలుపుతున్నాయి. ఇదే అదనగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కెపిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ తెరవెనక మంత్రంగాన్ని ప్రారంభించినట్లు తెలుస్తున్నది. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అందరూ డికె శివకుమార్ సిఎం అవుతారని అంచనాలు వేశారు. అయితే అధిష్టానం అనూహ్యంగా సిద్దరామయ్యను తెరమీదకు తెచ్చింది. సిఎం పదవిని కట్టబెట్టింది. దీనిపై డికె వర్గం ఎంఎల్ఎలు గుర్రుగా ఉన్నారు. కానీ, మెజారిటీ ఎంఎల్ఎలు మద్దతు సిద్దరామయ్యకు ఉండడంతో ఇంతకాలం సిఎం పదవికి ముప్పుకలగలేదు. డికెకు ఉపముఖ్యమంత్రి పదవిని ఇచ్చి అధిష్టానం బుజ్జగించింది. మల్లికార్జున ఖర్గే లేదా మంత్రి జి పరమేశ్వర్‌కు కట్టబెట్టాలని అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తున్నది. దీంతో డికె శివకుమార్ ఉన్నపళంగా సోమవారం రాత్రి జార్కిహోళిని కలిశారు. ఒకవేళ సిఎంగా తనను ప్రతిపాదించి మద్దతు ప్రకటిస్తే కెపిసిసి అధ్యక్ష పదవి వచ్చేలా తాను అధిష్టానాన్ని ఒప్పిస్తానని జార్కిహోళికి డికె ఆఫర్ చేసినట్లు తెలుస్తున్నది. కాగా ఇప్పటికే జార్కి హోళికి 20 మంది ఎంఎల్ఎల మద్దతు ఉంది. అందుకే జార్కి హోళి, డికె శివకుమార్‌కు తాను మద్దతు ప్రకటించలేదు. వాల్మీకి (ఎస్‌టి) వర్గానికి చెందిన బలమైన నేతగా అధిష్టానం తనను సిఎంగా ప్రకటిస్తుందన్న ఆశ ఆయనలో బలంగా ఉంది. శివకుమార్, మల్లికార్జున ఖర్గే, జార్కి హోళి ప్రస్తుతం సిఎం రేసులో ఆశావహులుగా ఉన్నారు. దళిత వర్గ ప్రజలు, వాల్మీకి గురుపీఠ స్వామిజీ ప్రసన్నానంద మాత్రం జార్కిహోళికే తన మద్దతు ప్రకటించారు. మరోవైపు కాంగ్రెస్‌యేతర ప్రభుత్వాలను ఏదో మిషతో కూల్చివేయాలని బిజెపి పొంచి చూస్తూనే ఉంది. గత పదేళ్ళలో అనేక రాష్ట్ర ప్రభుత్వాలను తనకు స్వయంగా బలం లేక పోయినా విపక్ష ఎంఎల్ఎలను ప్రలోభపెట్టో, దర్యాప్తు సంస్థలతో భయపెట్టో రెండుగా చీల్చి ఆ ప్రభుత్వాలను పడగొట్టిన చరిత్ర బిజెపిది. మరోసారి కర్నాటక కాంగ్రెస్‌పై తన పంజా విసిరింది. 'ముడా' స్కాంలో సిద్దరామయ్యను విచారణకు ఆదేశించడం ద్వారా గవర్నర్ వ్యవస్థను మరోసారి బిజెపి దుర్వినియోగ పర్చింది. అందుకే కర్ణాటక గవర్నర్ బిజెపి పెద్దలు చెప్పినట్లు విచారణకు అనుమతి ఇచ్చారు. ఇలాంటి సమయంలోనే కాంగ్రెస్ అధిష్టానం సిద్దరామయ్యకు అండగా నిలబడడంతో డికె శివకుమార్‌కు తక్షణ ప్రయోజనం కలగకపోవచ్చు.

# బిఆర్ఎస్ పాపాల చిట్టాలో సిఎంఆర్ఎఫ్

పదేళ్లుగా వారి పాలనలో ఉన్నవే. స్కూళ్లల్లో టీచర్ల కొరత, స్కూళ్లు మూసివేత, ఆస్పత్రులు ఇలా చెప్పుకుంటూ పోతే అన్నీ బిఆర్ఎస్ పాపాలకి ఉదాహరణలుగా చెప్పుకోవాలి. తాజాగా రాష్ట్రంలో వెలుగులోకి వచ్చిన ముఖ్యమంత్రి సహాయనిధి సిఎంఆర్ఎఫ్ స్కామ్ కూడా ఇందులో ఒకటి. తాజాగా ప్రభుత్వం దృష్టి పెట్టడంతో కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాకం బట్టబయలైంది. రోగులకు చికిత్స అందించ కుండానే నకిలీ బిల్లులతో సిఎంఆర్ఎఫ్ నిధులు కొట్టేసి మోసాలకు పాల్పడ్డట్లు తాజాగా సిఐడి గుర్తించింది. ఈ మేరకు ప్రజల సొమ్మును లూటీ చేసిన ఆసుపత్రులపై కేసులు నమోదు చేసిం ది. హైదరాబాద్, ఖమ్మం, నల్గొండ, కరీం నగర్, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లోని మొత్తం 28 ప్రైవేటు ఆసుపత్రులపై ఆరు కేసులను సిఐడి బుక్ చేసింది. గతేడాది ఏప్రిల్‌కు ముందు ఆసుపత్రులు ఈ దందాను నిర్వహించినట్లు ఎఫ్ఐఆర్‌లో సిఐడి వెల్లడించింది. నకిలీ బిల్లులతో ప్రైవేటు ఆసుపత్రులు ముఖ్యమంత్రి సహాయనిధి డ బ్బులను దుర్వినియోగం చేస్తున్నాయనే ఆరోపణలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. ఇప్పుడు బయటపడుతున్న కుంభకోణాలపై కెటిఆర్, హరీష్ రావులు స్పందించడం లేదు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, ఆసుపత్రి సిబ్బంది కలిసి నిధులు దోచేశారని తన ఎఫ్ఐఆర్‌లో తెలిపింది. దీనిపై సచివాలయ రెవెన్యూ మంత్రిత్వ శాఖ సెక్షన్ ఆఫీసర్ డిఎస్ఎన్ మూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇందులో కొందరు రాజకీయ నాయకుల ప్రమేయం ఉన్నట్లు ఫిర్యాదులో పొందు పరిచారు. ఈ కుంభకోణంలో కొందరు బడా నాయ కులు సైతం ఉన్నట్లు తేలింది. దీనితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకున్నారు. విచారణను సిఐడికి బదలాయించారు. రంగంలో దిగిన సీఐడీ అధికారులు తమ దర్యాప్తును ఉధృతం చేశారు. పలు ఆసుపత్రులపై ఈ ఎఫ్ఐ ఆర్‌లు నమోదవ్వడంతో సిఎం సహాయ నిధి జాబితా నుంచి తొలగించారు. ఇదిలా ఉండగా, ఈ కేసులో గతంలోనే మాజీ మంత్రి, ప్రస్తుత బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీశ్ రావు వద్ద ఎంట్రీ ఆపరటర్‌గా పని చేసే వ్యక్తిపై సైతం కేసు నమోదైంది. కరుణ శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఐఎస్ సదన్ ఎక్స్ రోడ్, శ్రీ కృష్ణ హాస్పిటల్, సైదాబాద్, జనని హాస్పిటల్, సైదాబాద్, హిరణ్యా హాస్పిటల్, మీర్‌పేట్, డెల్టా హాస్పిటల్, హస్తినాపురం, శ్రీ రక్షా హాస్పిటల్, బిఎన్ రెడ్డి నగర్, ఎంఎంఎస్ హాస్పిటల్, సాగర్ రింగ్ రోడ్, ఎడిఆర్ఎం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, శారదానగర్,ఎంఎంవి ఇందిరా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, శ్రీ సాయి తిరుమల హాస్పిటల్, బైరామల్ గూడ. ఖమ్మంలో : శ్రీ శ్రీకర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, గ్లోబల్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, డా. జె.ఆర్.ప్రసాద్ హాస్పిటల్, శ్రీ వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, వైష్ణవి హాస్పిటల్, సుజాత హాస్పిటల్, న్యూ అమృత హాస్పిటల్, ఆరెంజ్ హాస్పిటల్, మెగశ్రీ హాస్పిటల్, బోనకల్. నల్గొండలో : నవీనా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మిర్యాలగూడ, మహేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మిర్యాలగూడ, అమ్మ హాస్పిటల్, రైల్వే స్టేషన్ రోడ్. కరీంనగర్‌లో : సప్తగిరి ఆసుపత్రి, జమ్మికుంట, శ్రీ సాయి ఆసుపత్రి, పెద్దపల్లి. వరంగల్ లో : రోహిణి మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్.,

హనుమకొండ. మహబూబాబాద్‌లో: శ్రీ సంజీవిని హాస్పిటల్, సిద్దార్థ హాస్పిటల్. వివరాలు వెల్లడయ్యాయి. వీటి వెనక బిఆర్ఎస్ నేతల ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది.

## వైద్యవిద్యార్థిని హత్యాచార ఘటన ప్రకంపనలు

## నేడు బిజెపి 12 గంటల బంద్‌కు పిలుపు

కోల్‌కతా,ఆగస్టు 27: ఇటీవల కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థినిపై జరిగిన హత్యాచార ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటన పశ్చిమ బెంగాల్ రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ దారుణం పట్ల బెంగాల్ ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సెక్రటేరియట్ వరకు చేపట్టిన 'నబన్నా అభియాన్' మార్చ్‌లో పాల్గొన్న వారిపై పోలీసుల వ్యవహారశైలిపై భాజపా మండిపడింది. మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన నిరసనకారులపై లాఠీఛార్జి, టియర్‌గ్యాస్, జలఫిరంగులను ప్రయోగించడానికి నిరసనగా బుధవారం బెంగాల్‌లో 12గంటల బంద్‌కు పిలుపునిచ్చింది. బెంగాల్‌ను కుదిపేస్తున్న 'ఛాత్ర సమాజ్'.. వైద్యురాలి హత్యాచార ఘటన వేళ తెరపైకి హత్యాచారానికి గురైన డాక్టర్ సోదరికి న్యాయం జరగాలన్న ప్రజల డిమాండ్‌ను ఈ నిరంకుశ ప్రభుత్వం చెవికి వినబడేలా చేసేందుకు 12గంటల బంద్‌కు పిలుపునిచ్చినట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్ తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడానికి బదులుగా.. మహిళలకు సురక్షితమైన వాతావరణం కోరుకొనే, శాంతిని ప్రేమించే ప్రజలపై మమతా బెనర్జీ పోలీసులతో దాడి చేయించడమేంటని ప్రశ్నించారు.


## భారత్ బయోటెక్ ఓరల్ కలరా వ్యాక్సిన్ విడుదల

**హైదరాబాద్,ఆగస్టు 27(అక్షరం న్యూస్):**
ఓరల్ కలరా వ్యాక్సిన్‌ను భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ మార్కెట్‌లోకి విడుదల చేసింది. 'హిల్ కాల్' పేరుతో ఈ వ్యాక్సిన్‌ను తీసుకొచ్చినట్లు వెల్లడించింది. 2023 మార్చి నుంచి ప్రపంచవ్యాప్తంగా 8,24,479 మందికి కలరా సోకగా.. 5,900 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 31 దేశాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. ఈ నేపథ్యంలో వ్యాక్సిన్ కొరతను దృష్టిలో ఉంచుకొని ఓరల్ వ్యాక్సిన్‌ను భారత్ బయోటెక్ మార్కెట్‌లోకి తీసుకొచ్చింది.

## పాతకారు తుక్కుగా ఇస్తే..కొత్తకారులో డిస్కౌంట్

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆఫర్

న్యూఢిల్లీ,ఆగస్టు 27: కొత్త కారు కొనే వారికి కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. పాత వాహనాల్ని తుక్కు కింద సమర్పించి వాలిడ్ డిపాజిట్ సర్టిఫికెట్ చూపిస్తే కొత్త కారు కొనుగోలుపై డిస్కౌంట్ ఆఫర్ ను కల్పించింది. కమర్షియల్ లేదా ప్యాసెంజర్ వాహనాల తయారీ కంపెనీలు కొత్త వాహనాల కొనుగోలుపై డిస్కౌంట్ కల్పించేందుకు అంగీకరించిందని ఈ మేరకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. స్క్రాప్ కంపెనీలు ఈ డిస్కౌంట్ కు ఒకే చెప్పాయన్నారు. అంటే పాత వాహనం స్క్రాప్ కు ఇచ్చినట్టు సర్టిఫికెట్ చూపిస్తే కొత్తగా కొనుగోలు చేసే వాహనాలపై డిస్కౌంట్ పొందవచ్చు. తమ పాత వాహనాలను స్క్రాప్ చేసి కొత్త వెహికల్ కొనుగోలు చేసే వారికి దాదాపు 1.5 శాతం నుంచి 3.5 శాతం డిస్కౌంట్ ఇచ్చే అవకాశం ఉంది. ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అధ్యక్షతన సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (సియామ్) సీఈవోలతో జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అంతేగాకుండా ఆటో రంగానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. దేశంలో 1000 వాహనాల స్క్రాపింగ్ కేంద్రాలు.. 400 ఆటోమేటెడ్ ఫిట్‌నెస్ సెంటర్లు అవసరమని నితిన్ గడ్కరీ 2023లో చెప్పిన సంగతి తెలిసిందే.



# ఎమ్మెల్సీ కవితకు బెయిల్

చోటు చేసుకున్నాయంటూ 2022 ఆగస్టులో సీబీఐ కేసు నమోదు చేసింది. ఇదే కేసులో హైదరాబాద్‌కు చెందిన మద్యం వ్యాపారి అరుణ్ రామచంద్రపిళ్లై వాంగ్మూలాన్ని సేకరించిన అనంతరం కవితకు నోటీసులు జారీ చేసింది. మరోవైపు ఢిల్లీ మద్యం టెండర్ల వ్యవహారంలో సౌత్ లాబీ తరఫున రూ.కోట్లు చేతులు మారాయనే కోణంలో ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. అరుణ్ రామచంద్రపిళ్లై రిమాండ్ నివేదికలో అతడిని కవిత బినామీగా పేర్కొంది. ఈ సౌత్ గ్రూప్ ద్వారా రూ.100కోట్ల ముడుపులు ఆప్‌కు హవాలా మార్గంలో అందాయని అభియోగం మోపింది. గతేడాది మార్చిలో కవితకు నోటీస్ జారీ చేసి విచారించింది. ఆ తర్వాత మరోమారు కూడా సమన్లు జారీ చేసింది. అవి మహిళలకు ఉన్న హక్కులను ఉల్లంఘించేలా ఉన్నందున వాటిని కొట్టేయాలని ఆమె గత ఏడాది మార్చి 15న సుప్రీంకోర్టును ఆశ్రయించి అప్పట్లో ఉపశమనం పొందారు. సరిగ్గా ఈ ఏడాది అదే రోజు ఆమెను ఈడీ అరెస్టు చేసింది. ఇదే కేసులో ఆప్ నేత మనీస్ సిసోడియాకూడా ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చారు. దీంతో కవతకు కూడా ఏరట దక్కడం ఖాయమని బిఆర్ఎస్ నేతలు భావిస్తూ వచ్చారు.

# అవును ..బిజెపిలో చేరుతున్నా!

రాంచీ,ఆగస్ట్27:జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ నాయకుడు చంపాయ్ సోరెన్ సొంత పార్టీ పెడుతారా.. లేదంటే బీజేపీలో చేరుతారా..? అనే సందిగ్ధానికి తెరపడింది. తాను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నెల 30న బీజేపీలో చేరనున్నట్లు తెలిపారు. ఇదే విషయాన్ని జార్ఖండ్ బీజేపీ వ్యవహారాల ఇన్‌చార్జి, అసోం ముఖ్యమంత్రి హిమాంత బిశ్వశర్మ ముందుగానే ప్రకటించారు. చంపాయ్ సోరెన్ ఇప్పుడు స్వయంగా ధ్రువీకరించారు. ఈ నెల 18న నేను ఢిల్లీకి వచ్చినప్పుడే నా స్థానం ఏమిటో స్పష్టం చేశాను. వాస్తవానికి ముందుగా నేను రాజకీయాల నుంచి తప్పుకోవాలని భావించాను. కానీ ప్రజలలో నాకున్న మద్దతు చూసి నిర్ణయం మార్చుకున్నా. బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నా' అని చంపాయ్ సోరెన్ చెప్పారు. ఈ నెల 30న మీరు బీజేపీలో చేరతారని వార్తలు వినిపిస్తున్నాయి, వాస్తవమేనా అన్న మీడియా ప్రశ్నకు చంపాయ్ సోరెన్ అవునని సమాధానం ఇచ్చారు. కాగా, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ భూకుంభకోణం కేసులో అరెస్ట్ కావడంతో సీఎం పదవికి రాజీనామా చేశారు. ఆయన

స్థానంలో సీనియర్ నాయకుడు చంపాయ్ సోరెన్‌ను సీఎంగా నియమించారు. అయితే గత నెలలో ఆ కేసులో హేమంత్ సోరెన్‌కు బెయిల్ లభించడంతో జైలు నుంచి విడుదలయ్యారు. అనంతరం చంపాయ్ సోరెన్‌తో రాజీనామా చేయించి సీఎం పదవి చేపట్టారు. దాంతో తన నుంచి అవమానకరంగా సీఎం పదవి లాక్కున్నారని చంపాయ్ సోరెన్ మనస్తాపం చెందారు. ఈ నేపథ్యంలో తదనంతర పరిణామాలు చోటుచేసుకున్నాయి.

# బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఖాయం

**హైదరాబాద్,ఆగస్టు 27(అక్షరం న్యూస్):**
బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు బెయిల్ ఊహించిందేనని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంఎల్‌సి మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ పై విమర్శలు చేసి తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియాలో వీడియోను మహేష్ కూమార్ గౌడ్ పోస్టు చేశారు. బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కుతోనే కవితకు బెయిల్ వచ్చిందన్నారు. మొన్నటి వరకు చీకటి ఒప్పందాలతో కాంగ్రెస్ ను దెబ్బతీయాలని రెండు పార్టీలు చూశాయని ధ్వజమెత్తారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి బిఆర్ఎస్ పరోక్షంగా మద్దతు ఇచ్చిందని, బిజెపికి బిఆర్ఎస్ దాసోహంగా మారిందని మహేశ్ కుమార్ ఆరోపణలు చేశారు. హరీష్, కెటిఆర్ లు ఢిల్లీలో బిజెపి నేతల చుట్టూ ఆపద మొక్కులు మొక్కారని ఎద్దేవా చేశారు. బిజెపి నేతల ఇళ్ల చుట్టూ తిరిగి వాళ్ల కాళ్ళ మీద పడి కవితకు బెయిల్ తెచ్చుకున్నారని విమర్శలు గుప్పించారు. ఇదే విషయాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలని, బిజెపి, బిఆర్ఎస్ లు కుమ్మక్కు రాజకీయాలు బయటపడ్డాయని మహేశ్ కుమార్ ధ్వజమెత్తారు. బిజెపిలో బిఆర్ఎస్ విలీన ప్రక్రియ మొదలు అవుతుందని, ఇంకా విలీనం ఒక్కటే మిగిలిందని చురకలంటించారు.

# ప్రశాంతంగా గణెశ్ ఉత్సవాల నిర్వహణ






**హైదరాబాద్,ఆగస్టు 27(అక్షరం న్యూస్):**
గణెశ్ ఉత్సవాల నిర్వహణ విషయంలో అందరి సహకారంతో ముందుకెళ్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ప్రజలు సంయమనంతో ఉత్సవాలు నిర్వహించు కోవాలన్నారు. గణెశ్ ఉత్సవాలకు హైదరాబాద్ అతిపెద్ద వేదికగా ఉంటోందని అన్నారు. అన్నిశాఖల అధికారులతో గణెశ్ ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లపై హైదరాబాద్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉత్సవాల్లో గణెశ్ నిమజ్జనం చాలా ముఖ్యమైంది. కుల మతాలకు అతీతంగా గణెశ్ ఉత్సవాలు జరుపుకొంటున్నాం. ఎక్కడ ఏ చిన్న ఇబ్బంది జరగకుండా అన్ని శాఖల అధికారులను ఆదేశించాం. భక్తులకు, మండపం నిర్వాహకులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. మట్టి విగ్రహాలను పెద్ద ఎత్తున వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మట్టి విగ్రహాలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. అందరికీ వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. హుస్సేన్ సాగర్ విషయంలో సుప్రీంకోర్టు చేసిన ఆదేశాల అమలుకు ప్రజలందరి సహకారం అవసరం అని శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల గౌరవాన్ని పెంచే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో జరిగిన ఉత్సవాలను ప్రజల సహకారంతో ఏ విధంగా పూర్తి చేసుకున్నామో, అదే విధంగా ప్రశాంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఆర్టీసీ, మెట్రో సౌకర్యాలు మరింత పెంచుతామని, నిమజ్జనం వీలైనంత త్వరగా పూర్తి చేయాలని చూస్తున్నామని వివరించారు.

# యాదాద్రీశుడి సేవలో గవర్నర్ జిష్ణుదేవ్

యాదగిరిగుట్ట,ఆగస్ట్27
రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం యాదాద్రి ఆలయానికి చేరుకున్న గవర్నర్‌కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ నారసింహుడికి ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత గవర్నర్‌కు ఆలయ అర్చకులు వేదాశీర్వ చనం అందించగా, అధికారులు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందచేశారు. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ మంగళ, బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో పర్యటించనున్నారు. రోడ్డు మార్గాన యాదగిరిగుట్టకు చేరుకున్న ఆయన లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి ఉదయం 11.30 గంటలకు ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహానికి చేరుకుంటారు. మధ్యాహ్నం ఒంటిగంటకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో 25 మంది జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు పొందిన రచయితలు, కళాకారులతో సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి చేరుకొని పూజలు నిర్వహించిన అనంతరం సరస్సును సందర్శించనున్నారు. అక్కడి నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురంలోని కోటగుళ్లను సందర్శించి పూజలు చేస్తారు. సాయంత్రం 6.30 గంటలకు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం బుస్సాపురంలోని లక్నవరం సరస్సు వద్దకు చేరుకొని హరిత రిసార్ట్‌లో ఇతర అధికారులతో కలిసి రాత్రి బస చేయనున్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు లక్నవరం నుంచి హనుమకొండ జిల్లా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నెల 29న మధ్యాహ్నం 2.20 గంటలకు ఆలేరు మండలంలోని కొలనుపాక జైన దేవాలయాన్ని, సోమేశ్వర ఆలయాన్ని దర్శించుకుంటారు. మధ్యాహ్నం 3.30 గంటలకు భువనగిరి పట్టణ పరిధిలోని స్వర్ణగిరి ఆలయాన్ని సందర్శిస్తారు. సాయంత్రం 5.15 గంటలకు భువనగిరి కలెక్టరేట్‌లో రచయితలు, కళాకారులు, ప్రముఖులు, రాష్ట్ర జాతీయ అవార్డు గ్రహీతలను కలుస్తారు.

# వాన కాలం పంట నుండి రైతులకు రూ.500 బోనస్ ఇస్తాం

## రేషన్ కార్డులు లేని వారికి త్వరలోనే జారీ చేస్తాం
## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి రూరల్ ఆగస్టు 27 అక్షరం న్యూస్**

పెద్దపల్లి నుండి తుర్కలమద్దికుంట అలాగే తుర్కల మద్దికుంట నుండి కాచాపూర్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం, అలాగే ఆంజనేయ స్వామి ఆలయం నుండి మద్దికుంట పాఠశాల చౌరస్తా వరకు 1200 మీటర్ల సి.సి రోడ్డు నిర్మాణం కోసం కాంట్రాక్టర్లు మరియు సంబంధిత ఇంజనీరింగ్ శాఖ ఎ.ఈ గారు మరియు గ్రామస్తులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు పనులను పర్యవేక్షించారు.అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే గారు గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ గ్రామస్తుల అభిప్రాయం ప్రకారం 33 ఫీట్ల రోడ్డు వెడల్పుతో పాటు రెండు పక్కల డ్రైనేజీ నిర్మాణం కోసం గ్రామస్తుల ఆలోచనతో ముందుకు పోవడం జరుగుతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు గారు అన్నారు.రోడ్డు వెడల్పు లో భాగంగా 4 నుండి 5 ఇండ్లు సంబందించిన సమస్య ఉంటే మా గ్రామ నాయకుల సహకారంతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసి వారందరికీ నష్టం కాకుండా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులందరి ముందు హామీ ఇవ్వడం జరిగింది.గ్రామంలో ఉన్న సమ్మక్క- సారళమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా హనుమాన్ విగ్రహం నుండి కెనాల్ ద్వారా మేరపల్లి, తెనుగుపల్లి వెళ్లే మార్గంలో రోడ్డు నిర్మాణం కోసం ప్రపోసల్ చేయడం జరిగింది అని దానితో పాటు రాబోయే సమ్మక్క సారళమ్మ జాతర వరకు సి.సి రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.

కాచపూర్ నుండి మద్దికుంట మార్గం మధ్యలో ఉన్న 2 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణం కోసం సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడం జరిగింది అలాగే ఎన్నికల సమయంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఇంటి ఇంటికి విజ్ఞన్న నినాదంతో మద్దికుంట గ్రామానికి వచ్చినప్పుడు గ్రామస్తులు రోడ్డు కావాలని అడగడంతో ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు నిర్మాణం దసరా వరకు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఏక కాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వనిది అని ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ 2 లక్షల రుణమాఫీ ప్రకటించారని ఎన్నికల హామీకి కట్టుబడి ఉండి రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది. అర్హులైన ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసి తీరుతుందని ప్రతిపక్షాలు చేసే విమర్శలను రైతుల నమ్మకూడదని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్నిచోట్ల సాంకేతిక లోపాల వల్ల, మరికొన్ని చోట్ల బ్యాంకుల తప్పిదం వల్ల రైతులకు రుణమాఫీ అందలేదని వాటన్నిటిని సవరించి పూర్తిస్థాయిలో రుణమాఫీ అందజేస్తామని రైతులు నిరాశ చెందవద్దని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పాతాళ లోకంలో పడదేసిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు కొన్నిచోట్ల రైతుల ముసుగులో రుణమాఫీ ఆందోళనలు పాల్పడుతున్నారని వారికి రైతులే తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. రుణమాఫీ పై తోడు దొంగలైన కేటీఆర్, హరీష్ రావులు అబద్దాలతో పోటీపడి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని అన్నారు.అలాగే కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల ప్రాణాలను బలి తీసుకుందని విమర్శించారు. బిజెపి పార్టీ అధికారంలో ఉన్న ఏ ఒక్క రాష్ట్రంలో కూడా రుణమాఫీ చేయలేదని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా కూరగాయలు పంపిణీ చేసిన రిటైల్ వ్యాపారులు

**-కూరగాయ మార్కెట్లో హెూల్సేల్, రిటైల్ వ్యాపారుల మధ్య ముదిరిన వివాదం**
**- రెండవ రోజు కూరగాయల మార్కెట్ బంద్**



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 27 అక్షరం న్యూస్**

ప్రస్తుత పరిస్థితుల్లో కూరగాయ ధరలు ఆకాశాన్ని అంటుతుండగా, పెద్దపల్లి కూరగాయ మార్కెట్లో మాత్రం మంగళవారం కూరగాయలను రిటైల్ వ్యాపారులు ఉచితంగా పంపిణీ చేశారు. కూరగాయలు ఉచితంగా ఇవ్వడంతో చాలామంది ఎగబడి తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా హెూల్సేల్ వ్యాపారులు కిలో, ఆ పైన హెూల్సేల్ ధరలకు కూరగాయలు అమ్మడంతో ఆగ్రహించిన రిటైల్ విక్రయదారులు తమ వద్ద ఉన్న కూరగాయలను ఉచితంగా పంపిణీ చేశారు.

పెద్దపల్లి జెండా చౌరస్తా సమీపంలో ఉన్న కూరగాయ మార్కెట్లో గత రెండు రోజులుగా హెూల్సేల్, రిటైల్ వ్యాపారుల మధ్య వివాదం కొనసాగుతుంది. కూరగాయ మార్కెట్ పక్కనే హెూల్సేల్ వ్యాపారులు హెూల్సేల్ ధరలకు నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు చేపడుతున్నారు. ఈ విషయమై గత కొంతకాలంగా వ్యాపారుల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. అయితే హెూల్సేల్ వ్యాపారులు రిటైల్ వ్యాపారులకు వ్యతిరేకంగా హెూల్సేల్ ధరలకు కూరగాయలు అమ్మకం చేపట్టడంతో రిటైల్ వ్యాపారులు ఆగ్రహంగా ఉన్నారు. ఎంతకు తమ సమస్య పరిష్కారం కాకపోవడంతో మంగళవారం తమ వద్ద ఉన్న కూరగాయలను రిటైల్ వ్యాపారులు మార్కెట్ కి వచ్చిన కొనుగోలుదారులకు కూరగాయలను ఉచితంగా పంపిణీ చేశారు. విషయం తెలుసుకు న్న జనాలు కూరగాయ మార్కెట్లో ప్రవేశించి రిటైల్ వ్యాపారులు ఇస్తున్న కూరగాయలను ఎగబడి తీసుకొని మరి వెళ్లారు.వ్యాపారుల మధ్య విభేదాల కారణంగా కూరగాయ మార్కెట్ రెండవ రోజు కూడా బంద్ ఉంది.

# ప్రతి రోజు ఇండ్ల నుంచి చెత్త సేకరణ చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్డు మరమ్మతుకు చర్యలు**
**విద్యా ప్రమాణాలు పెంపు దిశగా ప్రత్యేక కార్యాచరణ అమలు**
**రామగిరి మండలంలోని కాలువచర్ల గ్రామంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 27 అక్షరం న్యూస్**

ప్రతి రోజు గ్రామాలలో ఇండ్ల నుంచి చెత్త సేకరణ చేయాలని , పారిశుద్ధ్య నిర్వహణ పట్ల అధిక ప్రాధాన్యత కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు .మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలం కాల్వ చర్ల గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. కల్వ చర్ల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పంచాయతీ రోడ్లు పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ కట్టుదిట్టంగా చేపట్టాలని, ప్రతిరోజు ప్రతి వార్డు, గ్రామంలోని ఇండ్ల నుంచి తప్పనిసరిగా చెత్త సేకరించాలని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసి సెగ్రిగేషన్ షెడ్ ద్వారా ఎరువుల తయారీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలో త్రాగునీటి సరఫరా నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలని, రెగ్యులర్ గా నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. గ్రామంలో రెగ్యులర్ గా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, ఫాగ్గింగ్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు .గ్రామంలోని ఆలయ సమీపంలో రోడ్డు పరిస్థితి గమనించిన కలెక్టర్ ఉపాధి హామీ పథకం కింద ఈ రోడ్డు పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలోని పాఠశాలల్లోని విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరీక్షించిన కలెక్టర్, ప్రతి విద్యార్థి యొక్క ప్రాథమిక ప్రమాణాలు పెంపొందించే దిశగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ రామగుండం లోని సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేసి గురుకులాల్లో వచ్చిన సమయం మార్పుల గురించి విద్యార్థిణుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. గురుకుల పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.శైలజ రాణి, మండల పంచాయతీ అధికారి రమేష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.మాధవి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 30లోపు రికార్డు అసిస్టెంట్ పోస్ట్ కొరకు దరఖాస్తు సమర్పించాలి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా వారధి సొసైటీ మెంబర్ సెక్రెటరీ**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు -27 అక్షరం న్యూస్**

ఆగస్టు 30లోపు సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ నందు రికార్డు అసిస్టెంట్ పోస్ట్ కొరకు దరఖాస్తు సమర్పించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా వారధి సొసైటీ మెంబర్ సెక్రెటరీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల నందు ఖాళీగా ఉన్న రికార్డ అసిస్టెంట్ ఉద్యోగం కొరకు పెద్దపల్లి జిల్లా నివాసులై ఉండి ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ పరీక్ష పాసై మెడికల్ రికార్డుల నిర్వహణ యందు ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి డిప్లమా ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు, మెడికల్ రికార్డుల నిర్వహణ నందు అనుభవం కలిగిన అభ్యర్థులు పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ లోనే జిల్లా ఉపాధి కార్యాలయ ఆవరణలో గల భారతదేశంలో ఆగస్టు 30 సాయంత్రం ఐదు గంటల లోగా దరఖాస్తు చేసుకోవాలని వారధి సొసైటి మెంబర్ సెక్రెటరీ ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం కోసం ఆగస్టు 31 లోపు దరఖాస్తుల సమర్పణ

## - జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 27 అక్షరం న్యూస్**

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ కొరకు ఆసక్తి గల బాల, బాలికలు తమ దరఖాస్తులను ఆగస్టు 31 లోగా సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ తరపున ఇవ్వనున్న ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార జాతీయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 2024-25 సంవత్సరానికి సంబంధించి అందించనున్న రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు ఆగస్టు 31 లోగా ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.18 సంవత్సరాల లోపు బాల, బాలికలు ఆవిష్కరణ, సృజనాత్మక, సామాజిక సేవ పర్యావరణం, క్రీడలు, కళలు, సంస్కృతి సైన్స్ టెక్నాలజీ, ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి, అర్హత గలవారు ఆగస్టు 31 లోపు ఆన్ లైన్ http://awards.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎన్‌హెచ్‌ఆర్‌సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఇంజం సాంబశివరావు నియామకం

**-విదేశీ పర్యటనకు వెళ్లివచ్చిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పూసల కృష్ణకు ఆత్మీయ సత్కారం**
**-గోదావరిఖనిలో పలువురిని పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 27 అక్షరం న్యూస్:**

జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నేషనల్ చైర్మన్ స్వప్న ఎం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఇంజం సాంబశివరావును నియమిస్తూ జాతీయ మానవ హక్కుల కమిటీ నేషనల్ జనరల్ సెక్రెటరీ మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక ఉత్తర్వులను అందించారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పూసాల కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బూర్ల వంశీ ఆధ్వర్యంలో ముందుగా గోదావరిఖని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న ఆత్మీయులను పరామర్శించారు. నల్ల వజ్ర కిరీట బిరుదాంకితులు, ఎన్ హెచ్ ఆర్ సి ముఖ్య నాయకులు ఇంజం సాంబశివరావును పెద్దపల్లి జిల్లా నాయకులతో కలిసి సత్కరించారు, ఇటీవల విదేశీ పర్యటన ముగించుకుని విచ్చేసిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పూసల కృష్ణకు ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ జిల్లా ఉపాధ్యక్షులుగా, జోనల్ వైస్ చైర్మన్ గా ఎన్ హెచ్ ఆర్ సి సంస్థ బలోపేతం కోసం తీవ్రంగా కృషి చేస్తున్న సాంబశివరావు సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ పదవిని ఇవ్వడం జరిగిందని తెలిపారు. బలమైన లీగల్ ప్రొసీజర్ తో, ప్రోటోకాల్ సిస్టంతో ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. అవినీతి అక్రమాలకు తావు లేని సమాజం కోసం ఎన్ హెచ్ ఆర్ సి సంస్థ కృషి చేస్తుందని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు. అన్నీ జిల్లా,మండల కమిటీల నియామకం తర్వాత కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన ఇంజం సాంబశివరావు మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ,రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు సంఘం బలోపేతం కోసం పనిచేస్తూ పేద ప్రజల పక్షాన నిలబడుతామని అన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రా కార్య వర్గా సభ్యులు ఓదేటి చంద్రశేఖర్,జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కుమార్ యాదవ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పూసాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి బూర్ల వంశీ, , జిల్లా అధికార ప్రతినిధి రమేష్, పలు మండలాల అధ్యక్షులు, సామాజిక ఉద్యమకారులు శీలం శ్రీనివాస్, డాక్టర్ నంబయ్య కమనపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, రామగిరి మండలం అధ్యక్షుడు సందెల శ్రీనివాస్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డు నిధులను ఎల్ఐసికి ఇవ్వాలన్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

- **పనిముట్లు కొనుక్కునేందుకు సబ్సిడీ రుణాల మంజూరు చేయాలి**
- **ఇప్పుడున్న పద్ధతిలోనే సంక్షేమ పథకాలన్నీ అందించాలి**
- **భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి**

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 27 అక్షరం న్యూస్:

భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులన ఎల్.ఐ.సి కి ఇవ్వాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. రామగిరి మండలంలో కార్మికులతో కలిసి స్వామి మాట్లాడుతూ.... వెల్ఫేర్ బోర్డులో నిల్వ ఉన్న 3600 కోట్ల రూపాయలు ఉన్న వెల్ఫేర్ బోర్డు నిధులను భవన నిర్మాణ కార్మికులకు దక్కకుండా చేయడానికి ఎల్ఐసి కి ఇవ్వాలనే తీసుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనేఉపసంహరించుకోవాలన్నారు. వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులను కార్మికులు (పనిముట్లు)యంత్రాలను కొనుక్కునేందుకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలన్నారు. చాలావరకు కన్స్ట్రక్షన్స్ నిర్మాణములన్ని యంత్రాలు సహాయంతోనే నిర్మిస్తున్నారన్నారు. యంత్రాలు లేక చాలా మంది నిర్మాణ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కార్మికులు ఇప్పటికే అనేక రకాల ఇబ్బందులకు గురవుతూ నానా కష్టాలు పడుతున్న భవన నిర్మాణ కార్మికులకు ఎల్ఐసి కి ఇవ్వాలనే నిర్ణయం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు . ప్రభుత్వం తీసుకునే నిర్ణయం నిర్మాణ కార్మికులకు శాపంగా మారుతుందన్నారు. కార్మికులకు సంక్షేమ పథకాలు దక్కకుండా పోతాయి అన్నారు. ప్రభుత్వం మరొకసారి ఆలోచించి ఎల్.ఐ.సి కి ఇవ్వాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఇప్పుడు నడుస్తున్న పద్ధతిలోనే క్లైములు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో లేబర్ డిపార్ట్మెంట్ ద్వారానే అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి, కోశాధికారి ఎస్కే షరీఫ్, కుసుమ సురేష్, వంగరి భూమయ్య, వెంగళ రాములు, జంగిలి.తిరుపతి, బనుక అంజయ్య, పాల్గొన్నారు.



# హైదరాబాద్? సరే.. జిల్లాల సంగతీ ఏంటీ..?

**-జిల్లాల్లో అక్రమణకు గురిలి లిఅవుతున్న చెరువులు, కుంటలు**
**-హైడ్రా మాదిరి ఇక్కడి అక్రమణలు తొలగించాలి.**
**-చెరువులు, కుంటలను రక్షించాలి..**
**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గలి లిసభ్యులు గొట్టెముక్కుల సురేష్ రెడ్డి..**



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 27 అక్షరం న్యూస్**

హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్మెంట్ కమిటీ (హైడ్రా) మాదిరి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్రమణకు గురి అవుతున్న చెరువులు, కుంటలను కాపాడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రావంటి టీంలను ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టె ముక్కుల సురేష్? రెడ్డి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెద్దపల్లి జిల్లా పలువురు రాజకీయ ప్రముఖులు, వ్యాపారులు కలిసి చెరువులు కుంటలను కబ్జా చేస్తున్నారని సురేష్? రెడ్డి ఆరోపించారు. చెరువులు, కుంటలు ఫుల్? ట్యాంట్? లెవల్? (ఎఫ్?టీఎల్?), బఫర్? జోన్? పరిధిలో నిర్మాణాలు చేస్తు అక్రమిస్తున్నారని ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని చెరువులు, కుంటలు కబ్జా కాకుండ చూడాలని ఇందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఇప్పటికే చెరువులు, కుంటల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కూల్చివేయడంతో పాటు చెరువులు కుంటలు అక్రమణకు గురికాకుండ చూడాలని సురేష్? రెడ్డి ప్రకటనలో డిమాండ్? చేశారు.

# ఏ.ఎల్.పి గనిని సందర్శించిన కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రెటరీ

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 27 అక్షరం న్యూస్:**

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రెటరీ దర్శన్ కుమార్ సోలంకి మంగళవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు.ఈ సందర్భంగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. తదుపరి అడ్రియాల లాంగ్ వాల్ గని యొక్క బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను తెలియజేసి, గనిలో వినియోగిస్తున్న యంత్రాలు, భద్రత పరంగా తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం గని లోనికి వెళ్లి లాంగ్ వాల్ పని ప్రదేశాలను సందర్శించి పరిశీలించారు.వారితోపాటు ప్రాజెక్ట్ అధికారి కె.నాగేశ్వరరావు, ఎస్వోటు జి ఎం ఆర్.జి-1 రామ్మోహన్, అధికారులు టి.రఘురాం, ప్రసాద్ తదితరులు ఉన్నారు.



# విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల పెంపుకు పటిష్ట కార్యాచరణ

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-పాఠశాల విద్య పై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లతో నిర్వహించిన వర్క్ షాప్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-27 అక్షరం న్యూస్**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల అభ్యాసన సామర్థ్యం పెంపుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులకు, మండల విద్యాధికారులకు నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రాథమిక స్థాయిలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం,హిందీ వంటి భాషలు, గణితం లోని ప్రాథమిక సామర్థ్యాలు అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా భాషలలో రాయడం చదవడం లెక్కలు చేయడం ఇలాంటి కనీస సామర్థ్యాలు వారి తరగతి అనుకూలంగా చేకూరాలని, వీటి కోసం ప్రతి మండలం నుంచి నలుగురు ఉపాధ్యాయులను రిసోర్స్ పర్సన్ గా ఎంపిక చేసి నేడు శిక్షణ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాలలో బహుళ తరగతి బహుళ స్థాయి విద్య బోధనను ఉపాధ్యాయులు అలవర్చుకోవాలని, పాఠశాలల్లోనే పాఠ్యాంశాలను ప్రణాళిక ప్రకారం విద్య బోధన చేస్తూ విద్యార్థులలో చదువుపై ఆసక్తి కలిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 30, 31 వ తేదీలలో నిర్వహించే కాంప్లెక్స్ శిక్షణ సమావేశాల్లో



ఉపాధ్యాయులకు విద్యా ప్రమాణాల పెంపు కోసం పాటించాల్సిన విధివిధానాలపై అవసరమైన శిక్షణ అందించాలని, ప్రతి నెల కాంప్లెక్స్ వారీగా పురోగతిని సమీక్షించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రెగ్యులర్ హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ద వహించి వారి ఇంటికి వెళ్ళి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు. పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని, దీనికి అనుసరించాల్సిన విధానం గురించి ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేసుల్లో జాప్యం..తీర్పుల అమలులో నిర్లక్ష్యం !

మన న్యాయవ్యవస్థ ఇంకా బ్రిటిష్ కాలంనాటి పరిస్థితులకు అనుగుణంగానే సాగుతోంది. న్యాయ వ్యవస్థతో పాటు చట్టాలు, శిక్షల్లో భారతీయీకరణ జరగాల్సి ఉంది. ఇటీవల మన ఐపిసి స్థానంలో కొత్త చట్టాలు ప్రవేశ పెట్టిన దరిమిలా దీనిపై చర్చ చేయాలి.ఎందుకంటే పెరుగుతున్న నేరాలు,కొత్తకొత్త మోసాలు, ఐటి,ఆన్‌లైన్ మోసాలు, అత్యాచారాలు వంటి వాటిని పరిశీలించి చట్టాలను మార్పు చేసుకోవాల్సి ఉంది. కోల్‌కతా ఆస్పత్రిలో డాక్టర్ హత్యాచారం తరవాత అనేక ఘటనలు మళ్లీ జరుగుతూనే ఉన్నాయి. అత్యాచారాలపై ప్రజల్లో భయం లేకుండా పోతున్నది. దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నా ఇంతవరకు అసలు దోషులను పట్టుకోలేదు. మన పోలీస్ వ్యవస్థ పక్కాగా లేదనడానికి ఇదే నిదర్శనం. ఇకపోతే లిక్కర్ కేసులో సత్వర విచారణ సాగడం లేదు. బెయిల్ రాకుండా నేతలను జైలుకు పంపిస్తున్నారు. అలాగే నేతల అవినీతి పైనా విచారణ సాగడం లేదు.సామాన్యులకు న్యాయం అందకుండా పోతోంది. నిరంతరం రాజకీయ కేసులు తప్ప సామాన్యుల పక్షాన న్యాయవ్యవస్థ బలంగా నిలబడడం లేదు. నేటికీ ఎందరో చేయని నేరాలకు జైళ్లలో మగ్గుతున్నారు. ఇలాంటి వారిని ఎలా బయటకు తీసకుని వస్తారన్నది కూడా ముఖ్యం. అలాగే ఎలాంటి కేసునైనా కనీసం 3నెలల్లో ముగించి తీర్పును ఇచ్చేలా కఠిన చట్టాలను అమలు చేయాలి. అంబేద్కర్ మహాశయుడి ఆలోచనలకు అందని విధంగా మన రాజకీయాలు మారుతున్నాయి. రాజ్యాంగాన్ని తమ గుప్పిట్లో పెట్టుకుని నాయకులు రాజ్యమేలుతున్నారు. అవినీతికి పాల్పడ్డా పెద్దగా శిక్షలు పడడం లేదు. నెలరోజుల్లోగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఏవైనా కేసులు ఉంటే తేల్చేయాలి. ఏళ్లతరబడి కేసులను నాన్చేయడం వల్ల ఐదేళ్ల పుణ్యకాలం గడిచిపోతోంది. చిట్టచివరకు ఎన్నికల ముందు తీర్పులు వ్యతిరేకంగా వచ్చినా చేయగలిగేది ఏమీ లేదు. కనుక వీటిపైనా దృష్టి సారించాల్సి ఉంది. న్యాయవ్యవస్థ లో సమూల మార్పులు జరగాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా స్థానిక భాషల్లో కోర్టు కార్యకలాలపాలు సాగాలి. అప్పుడే ప్రజలకు కూడా ఏం జరుగుతుందో తెలుస్తుంది. కోర్టుల్లో న్యాయ చర్చలను స్థానిక భాషల్లో చర్చించేలా చట్టం చేసుకోవాలి. గతంలో ప్రధాని మోడీ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పుడీ విషయంపై చర్చించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అర్థంకాని భాషలో కాకుండా ప్రజలకు అర్థం అయ్యే భాషలో న్యాయచర్చలు సాగాలి. కోర్టుతీర్పులు స్థానిక భాషల్లో విడుదల చేయాలి. పాలకులు పేదలకు న్యాయన్ని చేరువ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలి. అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామని చెబుతున్న ప్రధాని మోడీ ఈ న్యాయవ్యవస్థలో ఉన్న లోటుపాట్లను గుర్తించి తక్షణ చర్యలకు పూనుకోవాలి. పార్లమెంట్ వేదికగా దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి. ఇప్పటివరకు పనిచేసిన న్యాయమూర్తులు ఆయా సందర్భాల్లో తమ విలువైన సూచనలు చేశారు. వాటిని సలహాలుగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. ప్రజలకు ఏంచేస్తే సత్వర న్యాయం అందుతుందో ఆలోచించాలి. అవసరమైతే మాజీ ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తులతో కమిటీలు వేసి వారి సలహాలు తీసుకోవాలి. ప్రతిపేదవాడికి న్యాయం అందించడమే న్యాయమూర్తి ప్రధాన లక్ష్యం కావాలి. దేశంలో న్యాయం పట్ల జరుగుతున్న ఆలస్యాన్ని గుర్తించి సత్వర న్యాయం అందేందుకు అసవరమైన చర్యలను చేపట్టాలి. నిర్ణీత కాలంలోగా న్యాయ విచారణలు, తీర్పులు వచ్చేలా చట్టబద్దం చేసుకోవాలి. ఇదే సందర్భంలో పెండింగ్ కేసులు సమస్యగా మారాయని కూడా గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ప్రతి తీర్పులోనూ ప్రజలకు న్యాయం జరిగిందన్న భావన కలగించాలి. రాజకీయ నాయకుల కేసుల విషయంలో త్వరగా విచారణ జరిపి శిక్షలు వేస్తే మంచిది. కోర్టు తీర్పులను అమలు చేయని ప్రభుత్వాలపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి. ఇటీవల పలువురు సుప్రీం చీఫ్ జస్టిస్‌లుగా పనిచేసిన వారు న్యాయవ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇవన్నీ కూడా పేదలకు సత్వర న్యాయం అందాలన్న తపనతో చేసినవే తప్ప మరోటి కాదు. భారత న్యాయ వ్యవస్థ సాధారణ ప్రజలకు ఎంతో దూరంలో నిలిచిందన్న ఆరోపణల్లో వాస్తవాలను గుర్తించాలి. ఇప్పటికీ కోట్ల మంది అణగారిన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం అవసరం ఉంది. తమకు అన్యాయం జరిగిందని భావించిన ప్రతి వారూ కోర్టులకు వెళ్లడం లేదు. ఎందుకంటే కోర్టులకు వెళితే తేలేదేమీ లేకపోగా అనవసర కాలయాపన, డబ్బులు దండగ అన్న భావనలో ప్రజలు ఉన్నారు. అవసరమైన వెంటనే న్యాయ వ్యవస్థను ఆశ్రయించడానికి ఇంకా వారు జంకుతూనే ఉన్నారు. న్యాయవ్యవస్థ రాజ్యాంగబద్ధమైన విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ నిర్ణీత కాలవ్య వధిలో కోర్టుల్లో కేసులు తేలడంలేదు. తీర్పులు వచ్చాక అమలు కావడం లేదు. వివేకానందరెడ్డి హ్యతకేసు, కోడికత్తి కేసు, లిక్కర్ కేసు, జగన్ అవినీతి కేసులు ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. ఎంతలా జాప్యం జరుగుతుందో చూడవచ్చు. పోలీసుల విచారణలో జాప్యం.. కోర్టుల్లో జాప్యం వంటివన్నీ పోవాలి. కేసు తీవ్రతను బట్టి సత్వర విచారణ, తీర్పులు రావాలి. ఇందుకు అవసరమైతే.. మనదేశం వేల ఏళ్లుగా అనుసరించిన రాజ్యాంగ వ్యవస్థలను, న్యాయవ్యవస్థలను, ఇతర దేశాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలి. నిజానికి కోర్టులు, రాజ్యాంగం పట్ల ప్రజలకు సరైన అవగాహన లేదు. ప్రజలను కోర్టులకు చేరువ చేయడం రాజ్యాంగ విధి కావాలి. రాజ్యాంగం అంటే పాలకులకు సంబంధించిన వ్యవహారంగా ఉండరాదు. న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు, విశ్వాసం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రజలకు న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం కలిగించాలి. స్థానికంగగా న్యాయస్థానాలను పెంచి సత్వర న్యాయం కలిగించాలి. మన న్యాయ వ్యవస్థ, ప్రొసీడింగ్స్ ఇంకా ఆంగ్లేయులనాటి విధానాలనే అవలంబిస్తోందన్న ఆరోపణల నుంచి బయటపడి పటిష్ట మైన న్యాయ చట్టాలను రూపొందిం చాలి. దీనిని ప్రాతిపదికగా తీసుకుని మన పాలకులు న్యాయ వ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. సత్వర న్యాం అందడం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. కోల్‌కతా అత్యాచార కేసులో సత్వర విచారన పూర్తి చేసి దోషులను బహిరంగంగా ఉరితీస్తే తప్ప ప్రజల్లో మార్పు రాదు. మహిళలకు భద్రత దక్కదు.

# ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్' భద్రత అవార్డులు

**11 మంది రైల్వే ఉద్యోగులకు ప్రదానం**

**దక్షిణ మధ్య రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్ అందచేత**

**జోన్‌లో రైలు కార్యకలాపాల భద్రతనిర్వహణపై సమీక్ష**

**హైదరాబాద్,ఆగస్ట్ 27(అక్షరం న్యూస్)**

: దక్షిణ మధ్య రైల్వేలోని వివిధ డివిజన్ లలోని సిబ్బంది తమ విధి నిర్వహణలో చురుకుదనం,అంకితభావాన్ని ప్రదర్శించినందుకుగాను 11మంది ఉద్యోగులకు 'ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్' భద్రతా అవార్డులను సికింద్రాబాద్‌లోని రైలు నిలయంలో మంగళవారం అందచేశారు. భద్రతా సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ వీటిని అందజేశారు. ఈ సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వేకు చెందిన వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు, ఆరు డివిజన్లు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్, గుంటూరు, నాందేడ్కు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్‌లు (డీఆర్ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. అరుణ్ కుమార్ జైన్ జోన్ పరిధిలోని వివిధ డివిజన్ లకు చెందిన 11మంది ఉద్యోగులకు విధి నిర్వహణలో అప్రమత్తతను ప్రదర్శించినందుకు అసురక్షిత పరిస్థితులను నివారించడానికి సకాలంలో చర్యలు చేపట్టినందుకు : సికింద్రాబాద్ డివిజన్ -02 ,హైదరాబాద్ డివిజన్ -01, విజయవాడ డివిజన్ -03, గుంతకల్లు డివిజన్ -04 మరియు గుంటూరు డివిజన్ -01 'ఎంప్లాయ్ ఆఫ్ ద మంత్' భద్రతా అవార్డులను అందజేశారు. ఈ అవార్డు గ్రహీతలలో లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్లు, టెక్నీషియన్లు, పాయింట్స్ మ్యాన్, మరియు ట్రాక్ మెయింటెయినర్లు మొదలైన వివిధ వర్గాలకు చెందినవారు ఉన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ అవార్డు గ్రహీతలవిధుల నిర్వహణలో వారి చిత్తశుద్ధి మరియు నిబద్ధతకు అభినందించారు. ఈ అవార్డులు భద్రతా విధానాలను అనుసరించడంలో ఇతర ఉద్యోగులను

ప్రేరేపిస్తాయని, అలాగే రైళ్లను సురక్షితంగా నడిపేందుకు రైల్వేలకు కుడా ఎంతో సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు. ÷-రీ అరుణ్ కుమార్ జైన్ జోన్ లోని రైలు కార్యకలాపాల భద్రతపై వివరణాత్మక సమీక్ష నిర్వహించారు. జోన్ వ్యాప్తంగా చేపడుతున్న వివిధ సేఫ్టీ డ్రైవ్‌ల స్థితిగతులపై ఆయన సమీక్షించి, ఏదేని సూక్ష్మ లోపాలుంటే వీలైనంత త్వరగా సరిదిద్దాలని అధికారులకు



సూచించారు. సూపర్‌వైజర్లు , లోకో పైలట్‌లు మరియు అసిస్టెంట్ లోకో పైలట్‌లతో క్రమం తప్పకుండా కౌన్సెలింగ్ సెషన్‌లను నిర్వహించాలని మరియు ఎటువంటి షార్ట్ కట్ పద్ధతులను అవలంబించకూడదని, ఖచ్చితంగా అన్ని సమయాల్లో భద్రతా విధానాలకు అనుగుణంగా ఉండేలా క్షేత్రస్థాయి సిబ్బందికీ ఎప్పటికప్పుడు కౌన్సెలింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. రువాత, ఆర్.ఎల్.డి.ఏ (రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ) అధికారులు దక్షిణ మధ్య రైల్వేకి సంబంధించి తాము అమలు చేస్తున్న వివిధ రైలు అభివృద్ధి ప్రాజెక్టుల స్థితిగతులపై వివరణాత్మక ప్రదర్శనను అందించారు. విజయవాడమరియు గుంటూరుడివిజన్‌ల డివిజనల్ రైల్వే మేనేజర్‌లు తమ జోన్‌లు చేపట్టిన ఆవిష్కరణలు/పనితీరుపై జనరల్ మేనేజర్ కు వివరించారు. వారి పనితీరుపట్టల జనరల్ మేనేజర్ డివిజన్లను అభినందించారు మరియు అదే కృషిని మునుముందు కొనసాగించాలని సూచించారు

# మళయాళ చిత్రపరిశ్రమలో కలకలం

**ప్రకటంపనలు సృష్టిస్తున్న హేమ కమిటీ రిపోర్టు**

**అమ్మ అధ్యక్ష పదవికి మోహన్ లాల్ రాజీనామా**

తిరువనంతపురం,ఆగస్టు 27: మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులపై జస్టిస్ హేమ కమిటీ సమర్పించిన నివేదికలో పలు దిగ్భ్రాంతికర విషయాలు వెలుగుచూశాయి. ఆ చిత్ర సీమలో పనిచేసే మహిళలు క్యాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని ఆ నివేదిక పేర్కొంది. దీనిపై తీవ్ర దుమారం కొనసాగుతున్న వేళ ప్రముఖ నటుడు మోహన్‌లాల్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఆయనతో పాటు 17 మంది సభ్యులున్న మొత్తం పాలక మండలి పదవుల నుంచి వైదొలిగింది. ఈ మేరకు 'అమ్మ' సంఘం మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. కమిటీలోని కొంతమంది సభ్యులపైనా లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. దీంతో నైతిక బాధ్యతగా వీరంతా రాజీనామా చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మూకుమ్మడి రాజీనామాలతో మలయాళ చిత్రమండలిని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. రెండు నెలల్లోగా సమావేశం నిర్వహించి కొత్త పాలక మండలిని ఎన్నుకోనున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 'అమ్మ' సంఘానికి మోహన్‌లాల్ అధ్యక్షుడిగా ఉండగా.. నటులు జగదీశ్, జయన్ చేర్తలా, బాబురాజ్, కళాభవన్ షాజన్, సూరజ్ వెంజారమూడు, టొవినో థామస్ తదితరులు సభ్యులుగా ఉన్నారు. ఇటీవల జస్టిస్ హేమ కమిటీ షాకింగ్ నివేదిక అనంతరం పలువురు నటీమణులు సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దర్శకుడు రంజిత్, నటులు సిద్ధిఖీ, బాబురాజ్, జయసూర్య, ముకేశ్, సూరజ్ వెంజారమూడు సహా పలువురిపై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఇటీవల అమ్మ జనరల్ సెక్రటరీగా ఉన్న సిద్ధిఖీ తన పదవికి రాజీనామా చేశారు. 2017లో మలయాళ నటి కిడ్నాప్ కేసు సంచలనం రేపింది. కారులో ఆమెపై లైంగిక వేధింపులకు రౌడీలను వినియోగించినట్లు నటుడు దిలీప్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో అతడు అరెస్టయ్యాడు. ఈ నేపథ్యంలోనే మాలీవుడ్‌లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసేందుకు కేరళ ప్రభుత్వం 2019లో జస్టిస్ హేమ నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇటీవల తమ నివేదికను సమర్పించింది.



# ఉత్తమ పద్మశాలీ ఉద్యోగులకు పెద్దపల్లి జిల్లా టీపీయుఎస్ తరపున సన్మానం

**- వివరాలు తెలపాలని కోరిన జిల్లా అధ్యక్షులు**





**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 27 అక్షరం న్యూస్:**

భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో ఉత్తమ ఉద్యోగ పురస్కారాలు ప్రశంస పత్రాలు తీసుకున్న కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వరంగ, పబ్లిక్ సెక్టార్ సంస్థలు (సింగరేణి/ఎన్టీపీసి/కేశోరామ్/ఆర్టీసి తదీతర సంస్థలు) పద్మశాలి ఉద్యోగులను పెద్దపల్లి తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం ( టి పి యు ఎస్ ) తరపున సన్మానం చేస్తున్నట్లు టిపియూఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొలిపాక సారయ్య, పరికిపండ్ల కోటేశం తెలిపారు. జిల్లాలో ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపబడిన పద్మశాలీల వివరాలు 31 ఆగస్టు 24 శనివారం రోజు లోపు 9014350145, 9948408904 నంబర్లకు తెలుపగలరని ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపబడిన పద్మశాలీలైన బొద్దుల గంగయ్య,ఆర్డీవో, పెద్దపల్లి, అడిచెర్ల శ్రీనివాస్, ఏడీఈ(ఆపరేషన్స్)జిడికె, పెద్దపల్లి సర్కిల్, దాసరి రాజ్ కుమార్, డిఈఈ, మిషన్ భగీరథ మంథని, గుడెల్లి మహేశ్వర్, డీజీయం, టర్బైన్ మెకానికల్ మేంటనేన్స్, యన్టీపీసీ, గౌడ ఆంజనేయులు, ఏఈ, డిపిఆర్ఈ కార్యాలయం, పెద్దపల్లి, ఆడెపు శారద , ఏఎస్సై, రామగుండం ఏసిపి కార్యాలయం, కొలిపాక నగేష్, సబ్ ఇంజనీర్, రామగుండం యన్టీపీసీ, తొడ్డు రాజహరి, మెకానికల్ ఫోర్మెన్, సింగరేణి ఆర్జీ3ఓసి1, గుడెల్లి కనకయ్య, ఈపీ హెల్పర్, సింగరేణి ఆర్జీ3 ఓసి2, గుడెల్లి శంకరయ్య, అసిస్టెంట్, ఎలక్ట్రికల్ విభాగం, యన్టీపీసీ, వివరాలందాయని వారిని అభినందింస్తూ, ఇంకా ఏవరైన ఉంటే వారి వివరాలను తెలియజేయాలని పత్రికాముఖంగా కోరారు.

# అత్యాచారాలకు వెరవని మృగాళ్లు

**నర్సింగ్ విద్యార్థినిపై ఆటోడ్రైవర్ అత్యాచారం**

ముంబయి,ఆగస్ట్27: కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచారం ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. లైంగిక దాడులను ఆపేందుకు కఠిన చట్టాలు తీసుకురావాలని పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. అయినప్పటికీ మహిళలపై అరాచకాలు ఆగట్లేదు. తాజాగా మహారాష్ట్రలో మరో ఘటన చోటుచేసుకుంది. నర్సింగ్ విద్యార్థినిపై ఓ ఆటోడ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మహారాష్ట్రలోని రత్నగిరిలో నర్సింగ్ విద్యార్థిని(20) తరగతులకు హాజరైన అనంతరం ఇంటికి వెళ్లడానికి ఆటో ఎక్కింది. ఆమెతో మాటలు కలిపిన డ్రైవర్ తాగడానికి నీళ్లు ఇచ్చాడు. అప్పటికే అందులో అతడు



మత్తుమందు కలపడంతో యువతి స్పృహ కోల్పోయింది. అనంతరం ఆమెను నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లిన డ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్ర గాయాలతో, అపస్మారక స్థితిలో ఉన్న బాధితురాలిని గమనించిన స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. కొంత సేపటికి స్పృహ రావడంతో తనపై లైంగిక దాడి జరిగినట్లుగా గుర్తించిన బాధితురాలు ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేసింది. వారు పోలీసులను ఆశ్రయించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

నిందితుడిని త్వరగా అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బాధితురాలి బంధువులు, స్థానికులు, డాక్టర్లు, నర్సులు అర్ధరాత్రి రోడ్డుపై పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఇటీవల కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం ఘటన నేపథ్యంలో దేశవ్యాప్తంగా నిరసనలు చెలరేగుతున్నాయి. పని ప్రదేశాల్లో రక్షణ కల్పించాలని వైద్యులు, నర్సులు ఆందోళన చేపడుతున్నారు. ఈ తరుణంలో మరో విద్యార్థినిపై లైంగిక దాడి జరగడం ఆందోళన కలిగిస్తోంది.

# 12 రాజ్యసభ స్థానాలకు ఏకగ్రీవం

**రాజ్యసభలో మెజార్టీ మార్క్ చేరిన బిజెపి**

న్యూఢిల్లీ,ఆగస్ట్ 27: రాజ్యసభ ఉప ఎన్నికల్లో 12 స్థానాలూ ఏకగ్రీవమయ్యాయి. 9 రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 12 రాజ్యసభ స్థానాల్లో ఉప ఎన్నికల నిర్వహణకు ఇటీవల ఈసీ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 21వరకు నామినేషన్లు స్వీకరించగా.. తొమ్మిది స్థానాల్లో భాజపా, రెండు స్థానాల్లో ఆ పార్టీ మిత్రపక్షాలైన ఎన్సీపీ, ఆర్ఎల్ఎం అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరోవైపు, తెలంగాణ నుంచి కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాజా పరిణామంతో ఎగువ సభలో ఎన్డీయే మెజార్టీ మార్కును అందుకుంది. తాజా ఎన్నికతో రాజ్యసభలో భాజపా బలం 96కి చేరగా.. మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఆ బలం 112గా ఉంది. దీనికితోడు అధికార పార్టీకి ఆరుగురు నామినేటెడ్, ఒక స్వతంత్ర సభ్యుడి మద్దతు కూడా ఉంది. తాజాగా కాంగ్రెస్ నుంచి ఒక సభ్యుడు గెలుపొందడంతో రాజ్యసభలో ప్రతిపక్షాల బలం 85కి పెరిగింది. రాజ్యసభలో ప్రస్తుతం మరో ఎనిమిది స్థానాలు ఖాళీగా ఉన్నాయి. జమ్మూకశ్మీర్‌లో నాలుగు, మరో నాలుగు నామినేటెడ్ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. దీంతో రాజ్యసభలో ప్రస్తుతం సభ్యుల సంఖ్య 237గా ఉండగా.. ఇందుకు మెజార్టీ మార్కు 119గా ఉంది. కొత్త సభ్యులను కలిపి చూస్తే.. ఎన్డీయేకు రాజ్యసభలో మెజార్టీ ఉంది. కగ్రీవంగా ఎన్నికైన

అభ్యర్థుల్లో ..కిరణ్ చౌధరి (భాజపా, హరియాణా), మమతా మొహంతా (భాజపా, ఒడిశా), మిషన్ రంజన్ దాస్ (భాజపా, అస్సాం), రామేశ్వర్ తేలీ (భాజపా, అస్సాం), ధైర్యశీల్ పాటిల్ (భాజపా, మహారాష్ట్ర), రవ్‌నీత్ సింగ్ బిట్టూ (భాజపా, రాజస్థాన్), ఉపేంద్ర కుశ్వాహా (రాష్ట్రీయ లోక్ మోర్చా, బిహార్), నితిన్ పాటిల్ (ఎన్సీపీ-మహారాష్ట్ర-), మనన్ కుమార్ మిశ్ర (భాజపా, బిహార్), జార్జి కురియన్ (భాజపా, మధ్యప్రదేశ్), రాజీబ్ భట్టాచార్య (భాజపా, త్రిపుర), అభిషేక్ మను సింఘ్వీ (కాంగ్రెస్-తెలంగాణ) ఉన్నారు.

# రాజ్యసభకు సింఘ్వీ ఏకగ్రీవ ఎన్నిక

**హైదరాబాద్,ఆగస్ట్ 27(అక్షరం న్యూస్)**

తెలంగాణలో రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ఉప సంహరణకు ఆగస్టు 27తో గడువు ముగిసింది. రాజ్యసభ అభ్యర్థిత్వానికి కాంగ్రెస్ నుంచి అభిషేక్ సింఘ్వి, ఇండిపెండెంట్ గా పద్మరాజన్ నామినేషన్ వేశారు. అయితే ఎమ్మెల్యేలు బలపర్చకపోవడంతో పద్మరాజన్ నామినేషన్ తిరస్కరించారు. దీంతో అభిషేక్ సింఘ్వి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అభిషేక్ సింఘ్వి 2001 నుంచి కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఉన్నారు. కే.కేశవరావు రిజైన్ తో రాజ్యసభ స్థానానికి బై ఎలక్షన్ జరుగుతోంది. సెప్టెంబర్ 3న ఎన్నిక జరగాల్సి ఉంది. అయితే ప్రతిపక్షాల నుంచి ఎవరూ నామినేషన్ వేయకపోవడంతో సింఘ్వీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ప్రతిపక్ష పార్టీలకు మెజారిటీ ఎమ్మెల్యేల మద్దతు లేకపోవడంతో అభ్యర్థిని ప్రకటించలేదు.



# శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి వేడుకలు జరుపుకోవాలి...!

**గణేష్ నవరాత్రి వేడుకలు సందర్భంగా డి.జే లకు అనుమతి లేదు.నిర్దేశించిన సమయానికి మండపాల నిర్వాహకులు విగ్రాహల నిమార్జనం పూర్తి చెయాలి. నిబంధనలకు లోబడి గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 27 (అక్షరం న్యూస్):** వేములవాడ పట్టణ పరిధిలోని బింగి మహేష్ ఫంక్షన్ హాల్ లో రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై పాటించవలసిన నియమ నిబంధనాలపై దిశ నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....పోలీస్ వారికి సహకరిస్తు శాంతియుత వాతావరణంలో వినాయక నవరాత్రి వేడుకలు జరుపుకోవాలి,పోలీస్ శాఖ నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు.మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులాదని,ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు తప్పకుండ ఏర్పాటు చేయలని,సీసీ కెమెరాల ఏర్పాటు వలన ఏ చిన్న సంఘటన జరిగిన గుర్తించ వచ్చున్నారు.మండపాల వద్ద మద్యం సేవించడం,ఆసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే వారితో పాటుగా మండపాల నిర్వహకులు పై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.ప్రతి మండపం వద్ద విధిగా పాయింట్ బుక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పోలీస్ అధికారులు,బ్లూ కోల్ట్ సిబ్బంది తరచు మండపాలు తనిఖీ చేయడం జరుగుతుందన్నారు.ఇనుప వస్తువులతో మండపాలు ఏర్పాటు చేయవద్దని,షాట్ సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతి మండపాల నిర్వహకులు విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవాలి.లినవరాత్రి వేడుకలు సందర్భంగా మండపాల వద్ద,నిమార్జనం సమయంలో డి.జే లకు అనుమతి లేదు. నవరాత్రి వేడుకల సందర్భంగా మండపాల్లో,నిమార్జనం రోజున డీజే లకు అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు.అనుమతి లేకుండా డీజే మండపాల్లో కానీ నిమార్జనం రోజున ఉపయోగిస్తే డీజే వారితో పాటుగా మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఇప్పటికే జిల్లాలో డి.జే యజమానులకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు.లినిర్దేశించిన సమయానికి మండపాల నిర్వాహకులు విగ్రాహల నిమార్జనం పూర్తి చెయాలి.గణేష్ నిమజ్జనం రోజున గణేష్ శోభయాత్ర రాత్రి 12 లోపు పూర్తి అయ్యేలా భక్తులు,గణేష్ మండపాల నిర్వహకులు పోలీస్ వారికి సహకరించాలని, రెండు మూడు రోజుల పాటుగా నిమజ్జనం చేస్తూ ప్రజలకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గత సంవత్సరం నిబంధనలకు విరుద్ధంగా రెండు మూడు రోజుల పాటుగా నిమజ్జనం చేస్తూ ప్రజలకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై జిల్లాలో 10 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.నిమార్జననికి ముందు ప్రతి మండలంలో వివిధ శాఖల సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఏమైనా సమస్యలు ఉంటే వారి దృష్టికి తీసుకరావాలన్నారు.ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్.ఐ లు మారుతి, రమేష్, అశోక్, అంజయ్య, సిబ్బంది, గణేష్ మండపాల మిర్వహకులు పాల్గొన్నారు.

## అందరికీ మంచి ఆరోగ్యం అవసరం ఉచిత ఆరోగ్య శిబిరంలో నల్ల

**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 27(అక్షరం న్యూస్)**



ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించడమే తమ లక్ష్యం అని అందరికీ సంపూర్ణ ఆరోగ్యం కల్పించడం కోసం ఈ ఉచిత ఆరోగ్య శిబిరాలు నల్ల మనోహర్ రెడ్డి ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో నల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కరీంనగర్ కెల్విన్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి నా సమస్యలపై తగిన మందులు టానికులు అందజేశారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు విష జ్వరాలు పట్టిపీడిస్తున్నాయని జరాల వలన ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని సమాచారం అందడంతో ప్రజల మేలు కోసం సంపూర్ణ ఆరోగ్యం కల్పించడం కోసం నా వంతు చిన్న సహాయం చేయడం జరిగిందని తప్పకుండా ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని అన్నారు అదేవిధంగా మండలంలో ఏ గ్రామమైన విష జ్వరాలతోటి విపరీతంగా బాధపడితే తమ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా తమ వంతు సహాయం చేసి గ్రామంలో ఉన్న జ్వరాల భారీ నుండి రక్షించుకోవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో నల్ల మనోహర్ రెడ్డి తోపాటు కెల్విన్ హాస్పిటల్ యజమాన్యం డాక్టర్లు స్థానిక ఆర్ఎంపి వైద్యుడు గట్టు రాము ఆవుల ముత్తయ్య తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు

## తాటి చెట్టుపై నుంచి పడి గీతకార్మికుడికి గాయాలు

**పెద్దపల్లి రూరల్ ఆగస్టు 27 అక్షరం న్యూస్**



ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడికి గాయలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి మండల రాగినేడు గ్రామానికి చెందిన పొన్నం శ్రీనివాస్ (51) రోజు వారి పనిలో భాగంగా తాటిచెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడడంతో సోమవారం గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు. ఒక చేయి విరగడం, తీవ్ర గాయాలు అయినట్లు కల్లుగీత కార్మికులు, కుటుంబ సభ్యులు తెలిపారు.

## మీ సేవకు ధన్యవాదాలు నేత్రదాన పక్షోత్సవం కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్




**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 27(అక్షరం న్యూస్)**

సదా ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవయవ శరీర దానం కోసం ప్రజల చైతన్యపరిచి ఎంతో మంది అందులకు ఎంతోమంది అభాగ్యులకు ప్రాణదానం చూపుదానం చేసిన సదా ఆశయ ఫౌండేషన్ సేవలు మరువలేని అని వారికి ప్రత్యేక శుభాకాంక్షలు జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మచారి ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి చేతుల మీదుగా నేత్రదాన ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు జరిగే పక్షోత్సవ పురస్కరించుకొని కరపత్రాలు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ నేత్ర అవయవ శరీరం మట్టిలో వృధా పోకుండా దానం చేసి తోడ్పడాలని కోరారు నేత్రదానం అంటే మొత్తం కనుగొన్న తీయడం కాదని కన్నుపై ఉన్న పల్చటి కార్నియా అనే కోరను మాత్రమేనని మరణించిన వ్యక్తిని ఆసుపత్రిలో తరలించకుండా ఇంటి వద్దనే తీసుకోవడం జరుగుతుందని ఈ కార్నియా మార్పిడి కోసం రాష్ట్రంలో 15 లక్షల పైగా అందులు వేచి ఉన్నారని అందులో 60 శాతం మంది 12 సంవత్సరాల పిల్లలు ఉన్నారని కాబట్టి పెద్ద మనసుతో మానవతా దృక్పథంతో ఆలోచించి నేత్రదానం చేసి మానవ జన్మ చరితార్థం చేసుకోవాలని కోరారు సదాశివ ఫౌండేషన్ గత 16 సంవత్సరాలుగా అవయవ శరీర దానాలపై విశేష కృషి చేయడం అందులో ఓదెల మండలం డాక్టర్ భీష్మ చారి ఆధ్వర్యంలో 180 పైన నేత్రాలు అవయవ దానం చేయడం చాలా గర్వకారణం అని భీష్మ చారి కి ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు కొనర వేణు నాగవల్లి నిఖిల్ జీడి నవీన్ బైరి వినోద్ కుమార్ మెడికల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద యువతి వివాహానికి బియ్యం అందజేత

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -27(అక్షరం న్యూస్ )**



ఆడబిడ్డ పెళ్లి చేసేందుకు ఆర్థిక స్థోమతలేక ఆందోళన చెందుతున్న నిరుపేద కుటుంబముకు ఆపన్న హస్తం అందిస్తున్నారుముస్తాబాద్ మండలం చీకోడ్ లో నిరుపేద కుటుంబానికి చెందిన పిట్ల చంద్రం కూతురు వివాహానికి చీకోడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్ ఆధ్వర్యంలో యాభై కేజీ ల బియ్యం అందచేశారు వంతు సహాయముగా ముందుకు వచ్చి కరెడ్ల రాజకిరణ్ రెడ్డి ప్రజాజ్యోతి పాత్రికేయుడు 25కేజీల బీయ్యం అందచేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో ఇబ్బంది ఉందని తెలియగానే స్పందించామని, ఇంకా ఎవరైనా దాతలు ఉంటే స్పందించి ఆ కుటుంబానికి అండగా ఉండాలని కోరారు..మానవతా దృక్పథంతోచేసిన సాయం కు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ యూవ నాయకులు కరెడ్ల అమరేశ్వర్ రెడ్డి, ఓన్నజీ పేట హరీష్, ఊరడి ప్రశాంత్, ఈరిగి ప్రేమాకుమార్, కొప్పు శ్రీనాథ్, పిట్ల పవన్ కుమార్, పిట్ల ఎల్లం, పిట్ల అఖిల్, కొప్పు నర్సింలు,అస మనోజ్ కుమార్, అస హరీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరెడ్ల కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సుడిగాలి పర్యటన చేసిన - కలెక్టర్

?




**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఆగస్టు( 27)**

మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మండలంలో ఆకస్మికంగా పర్యటన చేసి మండలంలోని పి.హెచ్.సి, కస్తూరిభా బాలికా విద్యాలయం, ఆశ్రమ పాటశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారుఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.హెచ్.సి పరిధిలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధుల గురించి ఆరా తీశారు, రికార్డులను పరిశీలించి ఓపి పేషెంట్లకు అందిస్తున్న సేవల గురించి స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు. 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. హాస్పిటల్ లోని ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషెంట్స్ వార్డ్స్, ఫార్మసీ, లను స్వయంగా పరిశీలించారు. సెంటర్లలో సరిపడా మందులు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు కస్తూరిబా గాందీ బాలికా విద్యాలయం, ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి చుట్టూ పరిసరాలను గమనిస్తూ పిల్లలకు ఆహ్లాదమైన వాతావరణంలో చదువు చెప్పాలని, తరగతి గదిలో విద్యార్థులకు నేర్పే పాటాలు ప్రతి పిల్లవాడు అర్థం చేసుకునేలా బోదించాలన్నారు. పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని పాఠశాలలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని త్రాగునీరు, విద్యుత్తును ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ తనిఖీ లో అదనపు కలెక్టర్ వెంట స్థానిక తహాశీల్దార్ రాము ఎంపిడివో అప్పారావు పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ ప్రత్యూష, సిబ్బంది వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## గోధుమగూడలో సంపూర్ణ మద్య నిషేధాన్ని ప్రకటిస్తూ గ్రామస్తుల తీర్మానం

**జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎక్సైజ్ కార్యాలయంలో మెమోరాండం - బెల్టు షాపులను ఎత్తివేయాలంటూ డిమాండ్**

**వికారాబాద్, ఆగస్టు 27,అక్షరం న్యూస్ :**



వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండల పరిధిలోని గోధుమగుడ గ్రామంలో సంపూర్ణ మద్య నిషేధానికి నిర్ణయం తీసుకున్న గ్రామస్తులు.మాజీ సర్పంచ్ అనిత సత్తయ్య గౌడ్ మాజీ ఉపసర్పంచ్ పెద్దింటి నరసింహులు గ్రామస్తులు మహిళలు భారీ సంఖ్యలో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ కు గ్రామంలో బెల్ట్ షాపులను ఎత్తివేయాలంటూ వినతి పత్రం సమర్పించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నారాయణరెడ్డి తో పాటు పాటు ఎక్సైజ్ సూపర్డెంట్ విజయభాస్కర్ గౌడ్కు మెమొరండం సమర్పించారు. గ్రామంలో మద్యం ఏరులై పారుతుందని, నిత్యం సమయం అంటూ లేకుండా తాగుబోతుల వలన పొలాలకు వెళ్లే మహిళలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పక్కనే ఉన్న రిసార్ట్ నుంచి ఉదయం సాయంత్రం అంటూ తేడా లేకుండా వచ్చి గ్రామాలలో బెల్ట్ షాప్ ల వద్ద నాన రభసచేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా బెల్ట్ షాప్ ల వలన నిత్యం తాగుతూ గ్రామాలలో ఏదో ఒక గొడవకు కారణం అయ్యి ప్రశాంతమైన వాతావరణాన్ని చెడగొడుతున్నారని మహిళలు తీవ్ర అభ్యంతర ఆవేదన వ్యక్తం చేశారు. మద్యపాన నిషేధానికి గ్రామస్తులంతా సహకరించాలని తెలిపారు.మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి,మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోగలరు..

**ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి ని కోరిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్**

**వికారాబాద్, ఆగస్టు 27,అక్షరం న్యూస్ :**



పట్టణంలోని రైతు బజార్ వెనకాల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు నడుస్తున్న కారణంగా కూరగాయలు అమ్ముకునే రైతులకు రైతు బజార్ లోపల స్థలం లేకపోవడంతో రోడ్డు మీదకు వచ్చి కూరగాయలు అమ్ముకుంటున్నారు. దీనివల్ల కూరగాయలు అమ్మే వారికి, కొనుగోలు చేసే వారికి, అటుగా వెళ్లే వాహనదారులకు అనేక ఇబ్బందులు అవుతున్నాయని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. స్పీకర్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ని ఆదేశించగా.. ఈరోజు ట్రైని కలెక్టర్ ఉమా హారతి స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ తో కలిసి వికారాబాద్ పట్టణంలోని రైతు బజార్ ను సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి , చైర్ పర్సన్ పాత కూరగాయల మార్కెట్ ను కూడా సందర్శించారు. కూరగాయల మార్కెట్ మొత్తం బురద మయంగా మారిందని, ఈ సమస్యను కూడా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చైర్ పర్సన్ ట్రైనీ కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్ శ్రీదేవి సదానంద్ రెడ్డి, నాయకులు సదానంద్ రెడ్డి, శానిటేషన్ ఇన్చార్జ్ ఎస్ఐ ఏసు, ఇంజనీర్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ పొందిన అభ్యర్థులకు పోస్టింగ్ ఉత్తర్వుల అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 25 అక్షరం న్యూస్:**

అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని ఎం.వి.టి.సి. లో 48 రోజుల శిక్షణ పూర్తయిన 15 మంది డిపెండెంట్లకు మంగళవారం జి.ఎం. కార్యాలయంనందు నిర్వహించిన కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వేంకటేశ్వర్లు పోస్టింగ్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిసై విధులకు గైర్హాజరు కావద్దని, సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి ముమ్మందు మంచి పదోన్నతులు సాధించి కుటుంబం తో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్ వో టు జి ఎం బి. సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు కె .చంద్రశేఖర్, పి.డి.సుధాకర్, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ పూర్తిస్థాయి కార్యవర్గం నియామకం...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 27 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ పూర్తిస్థాయి కార్యవర్గాన్ని మంగళవారం రోజున ఎన్నుకున్నారు. పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అక్రమ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి గా షాహిద్ పాషా, కోశాధికారి గా ముషాహీద్ లతో కలసి పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ప్రకటించారు. మొత్తం 30 మందితో కూడిన కమిటీని విడుదల చేశారు. గౌరవ అధ్యక్షులుగా సయ్యద్ లాయక్ పాషా, ఉపాధ్యక్షులుగా మొహమ్మద్ అజీమ్, అబ్దుల్ రజాక్, షబ్బీర్ అలీ, సయ్యద్ ఉమర్, ముఖ్య సలహాదారులుగా ఎండి అమానుల్లా ఖాన్, ఏంఏ,మన్నాన్,యం.ఏ కలీం పాషా,షేక్ బాబున్,యండి.పీర్ మొహమ్మద్, ఎండి సలీం, షేఖ్ సాబిర్, షేక్ రియాజ్, ఏం ఏ రాహిల్,జాయింట్ సెక్రటరీలుగా వహీదోద్దీన్ పర్వేజ్, షేక్ అబ్దుల్ రెహమాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సయ్యద్ ఫహాద్ పాషా, అబ్దుల్ రాహిల్ (సోహెల్), మహమ్మద్ అజీమ్, కార్యవర్గ సభ్యులుగా మహమ్మద్ మజాహార్ పాష,షేక్ అలీ, మొహమ్మద్ అఫ్సర్, ఎండి షకిల్, మొహమ్మద్ సయ్యద్ పాషా, మొహమ్మద్ షహబాజ్, మహమ్మద్ ఇమ్రాన్,సయ్యద్ సలీం పాషా లను ఎన్నుకున్నారు.

# మానవత్వం చాటుకున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 27 (అక్షరం న్యూస్):**
మానవత్వం మంట కలుస్తున్న ఈరోజుల్లో కనీసం దహన సంస్కారా లకు కూడా డబ్బుల్లేని పరిస్థితిలో మరణించిన వ్యక్తి కుటుంబానికి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయాన్ని అందించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు.వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ లోని వడ్డెర కులానికి చెందిన దండుగుల అశోక్ 40 సంవత్సరాలు రెక్కాడితే కానీ డొక్కాడని ఈ కుటుంబం. పెద్దదిక్కును కోల్పోయి దహన సంస్కాలకు డబ్బులు లేవని, ఏదైనా మీకుతోచిన సహకారాన్ని అందించండి అనివారి కుటుంబసభ్యులు కోరడంతో ట్రస్టు మరియు ఇతర గ్రూపుల్లో పోస్ట్ చేయడంతో దాతలు మనవతా దృక్పదంతో స్పందించి దాదాపు పదివేల రూపాయలు అందించారు. మానవత్వం మిగిలే ఉందని నిరూపిస్తున్న దాతలకు ఈసందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు తరపున పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, పొలాస రాజేందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, హెూమ్ గార్డ్ ఉప్పరపెల్లి శైలజ పాల్గొన్నారు.

# పోలీసులు ఏర్పాటు చేసిన బారీకేడ్లు

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు - జనగామ రూరల్ సిఐ శ్రీనివాస్ రెడ్డి




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్ ), ఆగస్టు 27:**
రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పోలీసులు చర్యలు తీసుకున్న సంఘటన వరంగల్- హైదరాబాద్ జాతీయ రహదారిపై మండలంలోని నిడిగొండ వద్ద మంగళవారం చోటు చేసుకుంది. జాతీయ రహదారిపై నిడిగొండ యూ-టర్న్ వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని గుర్తించిన పోలీసులు వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు బారీకేడ్లను ఏర్పాటు చేశారు. దీంతో వేగంగా వచ్చే వాహనాలు సైతం నెమ్మదిగా వెళ్లడానికి చర్యలు తీస కున్నట్లయింది. కార్యక్రమంలో రఘునాథపల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ డి.నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రంగం బంజర్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..

## గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసిన యాదవ్ యూత్ సభ్యులు..

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 27 (అక్షరంన్యూస్)**



తల్లాడ మండల కేంద్రంలోని రంగం బంజర్ గ్రామంలో దేవర పల్లి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు రంగబంజర్ వైభవంగా యాదవ్ యూత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి పండుగ జరుపుకున్నారు. స్వామి వారికి. రంగం బంజర్ గ్రామం ప్రజలు ఉదయాన్నే తల స్నానం చేసి కుటుంబంలో భార్యాభర్తలు అందరూ స్వామివారిని పూజించారు. తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు బాగా కురవాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సుఖ సంతోషాల్లో ఉండాలని స్వామివారికి పూజలు చేశారు. సాయంత్రానికి ఇట్టి కార్యక్రమం నిర్వహించి ఉట్టి పగలగొట్టడం జరిగినది. గ్రామ ప్రజల సమక్షంలో జాజుల.పవన్ కుమార్, పగడాల వికాస్ లు ఉట్టి పగలగొట్టరు. ఈ కార్యక్రమంలో జాజుల శ్రీనివాసరావు, బోగినబోయిన వెంకటకృష్ణ, ఇమ్మడి నరసింహారావు. జానకి రాములు, రాజమండ్రి నరసింహారావు మేడం రామకృష్ణారెడ్డి అట్ల భద్రరావు జాజులు మారేషు కోసి కృష్ణ భోజనం బోయిన మారేసు. తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల ప్రాంతంలో అక్రమ కట్టడాలను తొలగించాలి- తుడుందెబ్బ

**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ ఆగస్టు 27(అక్షరం న్యూస్)**
కొత్త గూడ మండలం లోని తెలంగాణ రాష్ట్రము లోని షెడ్యూల్ ఏరియా పరిధిలో వలస వాదులు ఆదివాసీ ల రాజ్యాంగ హక్కుల ను ఉల్లంగించి చట్ట విరుద్ధంగా అక్రమంగా బహుళ అంతస్థులు,యాపార సముదయాలు రైస్ మిల్లులు,పెట్రోల్ పంపులు,ఫంక్షన్ హాల్స్ ను నిర్మించి ఇష్టా రాజ్యాంగ ఆదివాసీ ల చట్టాలను కాల రాస్తున్నారని ,నేటి కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరిట హైదరాబాద్ లో ఆక్రమణ దారుల భరతం పట్టడం తుడుందెబ్బ స్వాగతిస్తుందని అదే మాదిరిగా ఏజెన్సీ ప్రాంతం లో 1/70,పేసా చట్టాలను ఖచ్చింతంగా అమలు చేస్తూ ఆదివాసీ ప్రాంతంలో ని అక్రమ కట్టడాలను కూల్చి వేసి ఆదివాసుల కు హైడ్రా కంటే ఉన్నత మైన చట్టాలను భారత రాజ్యాంగం కల్పించిందని ఆదివాసుల హక్కులు,చట్టాలను పరిరక్షించాలని ఇందుకోసం రాష్ట్రము లో ఆదివాసీల అభివృద్ధి కోసం పాటుపడే ఐటీడీఏ లకు భాద్యతలు అప్పగించాలని ఇందులో పని చేస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లకు పూర్తి స్థాయి అధికారం ఉన్నా రాజకీయ నాయకుల కనుసన్నల్లో అధికారులు బంధీ అవుతుంది చట్టాల అమలు కు పునుకోవడం లేదని ఏజెన్సీ లో అనేక రకాల దోపిడీ జరుగుతున్నా ఐటీడీఏ అధికారులు ఏ మాత్రం పట్టింపు లేకుండా ఉంటున్నారని ప్రస్తుతం కొత్తగూడ మండల కేంద్రం లో ని గంగన్న కుంట శిఖం భూమిలో అక్రమంగా కట్టడాలు జరుపుతున్నారని దాన్ని పరిరక్షణ కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ ల ప్రాంతంలో హైడ్రా నిబంధనలను ఉపయోగిస్తూ అక్రమ కట్టడాలను తొలగిస్తూ




ఆదివాసీ చట్టాలను అమలు చేస్తూ ఆదివాసేతరుల అదీనం లో ఉండబడిన ఆదివాసుల భూములను తిరిగి ఇప్పించే దిశగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ ఈ కార్యక్రమం లో రాష్ట్ర కో -కన్వీనర్స్ ఆగబోయిన రవి, ఈసం నర్సింగరావు,గుర్రాల రవీందర్,సనప కోటేశ్వరరావు,మోకాళ్ళ సతీష్ లు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ చివరి నాటికి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల మొదటి దశ ధ్రువీకరణ పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 27 అక్షరం న్యూస్**
జిల్లాలోని భూ క్రమబద్ధీకరణ దరఖాస్తుల మొదటి దశ ధ్రువీకరణ ప్రక్రియ సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూ క్రమబద్ధీకరణ 2020 క్రింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మొదటి దశ దృవీకరణ ప్రక్రియ సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూ క్రమబద్ధీకరణ దరఖాస్తులను మొదటి దశలో టౌన్ ప్లానింగ్ , రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన చేసి భూ క్రమబద్ధీకరణకు అర్హత గల దరఖాస్తులను ఎంపిక చేసి మొదటి దశ ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.భూ క్రమబద్ధీకరణ దరఖాస్తుదారులతో అధికారులు రెగ్యులర్ గా ఫోన్ ద్వారా ఫాలో అప్ చేస్తూ భూ క్రమబద్ధీకరణ రుసుము త్వరితగతిన చెల్లించేలా చూడాలని, భూ క్రమబద్ధీకరణకు సంబంధించిన పురోగతిపై ప్రతిరోజూ నివేదిక అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 95 లక్షల సిసి రోడ్లు, స్ట్రోమ్ వాటర్ డ్రైయిన్‌కు శంకుస్థాపన చేసిన.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 27 (అక్షరంన్యూస్)**
ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్ 29,వ డివిజన్ నందు దాదాపు 95 లక్షల వ్యయంతో నిర్మించి తలపెట్టిన స్ట్రోమ్ వాటర్ డ్రెయిన, సి.సి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు పథకాలను అమలు చేయడంతో పాటు అభివృద్ధికి పెద్దపేట వేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ పునకొల్లు నీరజ,డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు, సాదు రమేష్ రెడ్డి,తుపాకుల ఎలగొండ స్వామి, పాలెపు వెంకటరమణ, స్థానిక కార్పొరేటర్ కొప్పెర సరితబి ఉపేందర్ ,మేడారపు వెంకటేశ్వర్లు ,గజ్జల వెంకన్న ,లకావత్ సైదులు, ఎండి ఖాదర్ బాబా,చోటే బాబా,కోసూరి రమేష్ , ప్రతిభ రెడ్డి ,బాణాల లక్ష్మణ్,బొమ్మ ఉదయ్ ,మందరపు బ్రహ్మారెడ్డి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# న్యాయం గెలవడంతో కవిత కడిగిన ముత్యంలా బయటకు వచ్చారు..

## వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు..

**ఖమ్మం/ వైరా ఆగస్టు 27 (అక్షరంన్యూస్)**
ఢిల్లీ లిక్కర్ పాలసీతో ఏ మాత్రం సంబంధం లేకున్నా తమ పార్టీ ఎమ్మెల్సీ కవితపై ఈడీ అక్రమంగా కేసు బనాయించి 168 రోజులు అన్యాయంగా జైల్లో వేయించడం తీవ్ర బాధాకరమని వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు అన్నారు. మంగళవారం వైరాలు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ లిక్కర్ పాలసీతో ఆమెకు ఎలాంటి ప్రమేయం లేదని, ఇందుకు సంబంధించి ఆమె వద్ద నుంచి ఎలాంటి పత్రాలు, ఆధారాలు లభించలేదన్నారు. కేసులో దమ్ము లేదని అన్యాయంగా, అక్రమంగా బనాయించారని తాము మొదటి నుంచి కూడా చెబుతున్న విషయాన్ని ప్రస్తావించారు. కవితకు బెయిల్ మంజూరైన సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో బెయిల్ మంజూరు చేసి ఊరట కల్పించడం సంతోషకరమన్నారు. ప్రజాప్రతినిధిగా ఉన్న కవితను ఇతర సామాన్య ఖైదీల మాదిరిగా చూడడం పట్ల న్యాయస్థానం కూడా తప్పుబట్టిందన్నారు. ఈ కేసులో కవిత కడిగిన ముత్యం మాదిరిగా బయటకు వస్తారని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ పూర్వవైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## మృతుని కుటుంబం కు ఆర్థిక సాయం అందచేసిన మైసమ్మ యూత్ సభ్యులు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్/ఆగస్ట్ -27(అక్షరం న్యూస్ )**
మండలంలోని పోతుగల్ గ్రామానికి చెందిన మహ్మద్ అంకుష్ ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందడంతో అదే గ్రామానికి చెందిన మైసమ్మ యూత్ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. అంకుష్ ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు . కుటుంబ సభ్యులకు యూత్ సభ్యులు రూ.10000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు.మృతుని కుటుంబ సభ్యులు వారికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో కోలా కృష్ణ దేశెట్టి నాని, కిట్టు,శ్రీనివాస్ మహేష్, కోడి ముంజ శ్రీనివాస్, రాకేష్ ప్రశాంత్ బాబు,రక్షిత్, సాయి, నరేష్,ఆరిఫ్ లు పాల్గొన్నారు

# ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి..

### తల్లాడ వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ సూచన..







**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 27 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలంలోని వివిధ గ్రామాలలో ఆరోగ్య శిబిరంలో నిర్వహించారు. ఈ శిబరిమలకు హాజరైన ప్రజలకు ఇంటి పరిసరాలలో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని తల్లాడ మండల వైద్యాధికారి డాక్టర్ రత్నం మనోహర్ సూచించారు. మన ఇంటి లోపల పాత టైర్లు జాడీలు, కొబ్బరి బోండాలు ప్లాస్టిక్ సీసాలు మొదలగు వాటిలో వర్షపు నీరు చేరి అక్కడ దోమలు వృద్ధి చెంది డెంగ్యూ వ్యాధి వచ్చే అవకాశం ఉన్నది కావున అటు నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని కోరారు. ఎవరికైనా జ్వరం తలనొప్పి కీళ్ల నొప్పులు మొదలైనవి ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చి చికిత్స పొందాలని వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ తెలియజేసినారు. ఈ శిబిరములలో డాక్టర్ శ్రీకాంత్ మహేశ్వరరావు, నీష్మ హెల్త్ సూపర్వైజర్లు పెద్ద పుల్లయ్య, కమల భద్రమ్మ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘ సమావేశం..



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 27 (అక్షరంన్యూస్)**
తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అడాక్ కమిటీ నాయకులు తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు టీఎన్జీవో సభ్యత్వ నమోదు కొరకు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరూ తమ యొక్క సమస్యల పరిష్కారం కోసం టీఎన్జీవో లో సభ్యులుగా చేరి యూనియన్ను బలోపితం చేసుకోవాలని తెలియజేశారు. ఈ సభ్యత నమోదు పుస్తకములను కే పెద్ద పుల్లయ్య కు అడహక్ కమిటీ జిల్లా కన్వీనర్ కే శ్రీనివాస్, సభ్యులు జయపాల్ దుర్గాప్రసాద్ ఆయుష్ ప్రకాష్ పెద్దినేని రాధాకృష్ణ ఎర్ర శ్రీకాంత్ తదితరులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పి రంగరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు నరేష్, సాయికుమార్, శివకుమార్ త్రివేణి, వైద్య సిబ్బంది మధురమ కుమారి త్రివేణి, రాంబాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత కు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరుపై హర్షం

### వ్యక్తం చేసిన....బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్...

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 27 (అక్షరంన్యూస్)**



సుప్రీం కోర్టు ధర్మాసనం రాజ్యాంగ విలువలను కాపాడుతూ ఎమ్మెల్సీ కవిత కు బెయిల్ ఇచ్చి న్యాయం పక్షాన నిలిచింది. అక్రమ మద్యం కేసులో సుప్రీంకోర్టు ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవితకు బెయిల్ ను మంజూరు చేయటాన్ని బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా స్వాగతిస్తుంది .....శ్రీమతి కవిత కు బెయిల్ బీ ఆర్ ఎస్ తో పాటు తెలంగాణ వాదులకు ఊరట నిచ్చే వార్త..లిక్కర్ పాలసీ కేసు అక్రమంగా పెట్టిన కేసు ...ఇందులో ఎలాంటి నిజాలు లేవని మొదట్నుంచి మేము చెబుతూ వచ్చా. శ్రీమతి కవిత కు బెయిల్ బీఆర్ఎస్ సాధించిన నైతిక విజయం సుప్రీంకోర్టు శ్రీమతి కవిత బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు ఈడీ ,సిబిఐ లకు చెంప పెట్టు లాంటివి.దర్యాప్తు సంస్థల కక్ష సాధింపు చర్యలను సుప్రీం కోర్టు తీవ్రంగా తప్పు బట్టింది. పాలక పక్షం రాజకీయ ప్రత్యర్థులను వేధిస్తున్న ఈడీ ,సీబీఐ ల తీరు పై దేశ వ్యాప్త చర్చ జరగాలి ఎమ్మెల్సీ శ్రీమతి కవిత కు బెయిల్ మంజూరు పై కాంగ్రెస్ మరియు బిజెపి నేతలు మతి భ్రమించి మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ కు వస్తున్న ప్రజాదరణను జీర్ణించుకోలేకే కాంగ్రెస్ మరియు బిజెపి నేతలు తలా తోక లేకుండా మాట్లాడుతున్నారు.సుప్రీం ఆదేశాలను తప్పు బట్టేలా మాట్లాడుతున్న నేతలది కోర్టు ధిక్కారణ నేరం కిందకే వస్తుంది..కాంగ్రెస్, బిజెపి నేతలు పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలి తాతా మధుసూదన్ అన్నారు.

## 29 నుండి గ్రామాల్లో ఆర్ఎంపీ పీఎంపీ వైద్యుల సేవలు నిలిపివేత



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 27 అక్షరం న్యూస్‌బీ**
ఆర్.ఎం.పి అండ్ పీఎం పి లపై టిఎస్ఎంసి దాడులకు నిరసనగా ఆర్ఎంపి అండ్ పి.ఎం.పి వైద్యులు ఈ నెల 29 నుండి గ్రామాల్లో ఆర్ఎంపీ ,పీఎంపీ వైద్యుల సేవలు నిలిపివేస్తున్నట్లు ఆర్.ఎం.పి ,పి.ఎం.పి ల సంఘం జిల్లా అధ్యక్షులు టి శ్రీనివాసమూర్తి పిలుపునిచ్చారు. అలాగే ఈనెల 29 గురువారం ఉదయం 11 గంటలకు పెద్దపల్లి అంబేద్కర్ విగ్రహం వద్దకు ఆర్ఎంపీలు , పిఎంపీలు అందరూ తప్పక హాజరు కాగలరని పిలుపునిచ్చారు. ప్రభుత్వం స్పందించే వరకు నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు . గ్రామాల్లో ఏళ్లుగా కొనసాగిస్తున్న వృత్తిని అర్ధాంతంగా మూసివేయడం వలన ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు .దీనికి ప్రజలందరూ సహకరించగలరని కొరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం పి, పి ఎంపి ల జిల్లా గౌరవ అధ్యక్షులు అజీజ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కోశాధికారి ఎస్ శంకర్, జిల్లా ప్రచార కార్యదర్శి రామగిరి శంకర్ , వివిధ మండలాల అధ్యక్షులు , కార్యదర్శులు పాల్గొన్నారు.

## మున్సిపల్‌లో 6వార్డులను గ్రామ పంచాయతీలుగా గుర్తించండి

### జిల్లా అదనపు కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేసిన 6గ్రామాల ప్రజలు



**వికారాబాద్, ఆగస్టు 27 అక్షరం న్యూస్ :**
అసెంబ్లీ ఎన్నికల హామీలో భాగంగా 6 వార్డులను గత ప్రభుత్వంలో వికారాబాద్ మున్సిపల్ లో విలీనమైన గ్రామపంచాయతీలను మళ్లీ గ్రామపంచాయతీలుగా గుర్తించాలని ఆయా వార్డుల ప్రజలు కోరుతున్నారు.మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ ను కలిసి మున్సిపల్ వార్డులుగా ఉన్న వాటిని మళ్ళీ గ్రామపంచాయతీలుగా గుర్తించాలని వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వ హాయంలో గ్రామపంచాయతీలుగా ఉన్న దన్నారం,మద్గుల్ చిట్టంపల్లి,గుడుపల్లి, బూరుగుపల్లి, కొంపల్లి, గేరిగెట్ పల్లి గ్రామాలను వికారాబాద్ మున్సిపల్ లో విలీనం చేసింది. అయితే ఆ వార్డులు అభివృద్ధికి నోచుకోకపోవడంతో మళ్ళీ గ్రామపంచాయతీలుగా గుర్తించాలని కోరారు.ఈ సందర్భంగా వికారాబాద్ మాజీ మార్కెట్ కమిటీచైర్మన్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్ లో విలీనమైన గ్రామపంచాయతీలను మళ్లీ గ్రామ పంచాయతీలుగా గుర్తిస్తే ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ మళ్లీ గ్రామపంచాయతీలు గా గుర్తించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. వెనకబడటానికి కారణం గత ప్రభుత్వాలే అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఆయా వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రస్తుత సమాజంలో ఎలక్ట్రీషన్ల పాత్ర ఎంతో కీలకం ..

### ఎలక్ట్రీషియన్ సభ్యత్వం కలిగి ఉండాలి.. ఎలక్ట్రిషన్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జడల అంజయ్య.





**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 27 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో సమాజ సేవలో ప్రైవేటు ఎలక్ట్రిషన్ల పాత్ర ఎంతో కీలకమని , ప్రతి ఎలక్ట్రిషన్ యూనియన్ లో సభ్యత్వం కలిగి ఉండాలని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ టెక్నీషియన్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జడల అంజయ్య అన్నారు. ఖమ్మంలో శ్రీ శ్రీ సర్కిల్ దగ్గర గల అమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగిన జిల్లా కమిటీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. యూనియన్ పరంగా ఎలక్ట్రిషన్ల సంక్షేమం కోసం కార్మిక శాఖ ద్వారా ఆరు లక్షల ఇన్సూరెన్స్ , ఎస్బిఐ బ్యాంకు ద్వారా సంవత్సరానికి ఒకసారి ప్రభుత్వ బ్యాంకులో బీమా సౌకర్యం కోసం అకౌంట్ లో వెయ్యి రూపాయలు కడితే 20 లక్షల ఇ ఇన్సూరెన్స్ కవరేజీ ఉంటుందని, ఈ అవకాశాన్ని ఎలక్ట్రిషన్లు అందరూ సద్వినియోగం చేసుకునే విధంగా మండల కమిటీలు కృషి చేయాలని పిలుపునిచ్చారు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ ఎలక్ట్రిషన్ల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నామని లేబర్ కార్యాలయాల్లో సభ్యత్వం కలిగి ప్రతి ఎలక్ట్రిషన్ ముందుకు పోయే విధంగా ప్రతి మండల కేంద్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కమిటీలు బలోపేతం చేసి, ఎలక్ట్రిషన్ అందర్నీ వృత్తి నైపుణ్యంలో చైతన్యవంతులను చేయడం తద్వారా మండల సమస్యల పరిష్కరించడంలో కీలక బాధ్యత వహిస్తున్న జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శి ఉపాధ్యక్షులు ,కోశాధికారి ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటివరకు జిల్లా అధ్యక్షులుగా ఉన్న దార్నాసి బాలరాజు ఎలక్ట్రిషన్ సంక్షేమం కోసం ఆయన అందించిన సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ షన్ టెక్నీషియన్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాష్ట్రస్థాయిలో అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు జడల అంజయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు జడల అంజయ్య ను ప్రైవేట్ ఎలక్ట్రిషన్ టెక్నీషియన్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు ధర్నాసి బాలరాజు, ప్రధాన కార్యదర్శి ఎస్కె హాస్యం షరీఫ్ ,కోశాధికారి ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షులు దారా వీరబాబు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎస్కె షరీఫ్, ప్రధాన కార్యదర్శి కుమార్ ,సాయి ఉపేంద్ర ఎలక్ట్రికల్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్ అధినేత సాయి ఉపేందర్ జిల్లాలోని దాదాపు అన్ని మండలాల ఎలక్ట్రిషన్ యూనియన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటుగా కమిటీ ముఖ్య సభ్యులు అందరూ పాల్గొన్నారు. ప్రైవేటు ఎలక్ట్రిషన్ల రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా దార్నాసి బాలరాజు.ప్రస్తుత జిల్లా కమిటీ అధ్యక్షులు దార్నాసి బాలరాజును ప్రైవేటు ఎలక్ట్రిషన్ల రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గా బాధ్యతలు అప్పగిస్తూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లా అధ్యక్షుడిగా ఎంతో బాధ్యతతో విధులు నిర్వహించి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ కు రాష్ట్ర అధ్యక్షులు అంజయ్య సహకారంతో బాధ్యతలు నిర్వహించడం జరిగిందని ఇదే స్ఫూర్తితో రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు అంజయ్యకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎలక్ట్రిషన్ యూనియన్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టర్స్ వైరా మండల అధ్యక్షులుగా డాక్టర్ దారెల్లి కోటయ్య ఎన్నిక..




**ఖమ్మం/వైరా ఆగస్టు 27( అక్షరంన్యూస్)**
సీనియర్ వైద్యులు గత 40 సంవత్సరాలుగా నిరంతరాయంగా వైద్య సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా సీనియర్ సభ్యులు డాక్టర్ కోటయ్య వైరా మండల డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మంగళవారం ఆయనను క్లబ్ ఉపాధ్యక్షులు కొల్ల రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా డాక్టర్ దారెల్లి కోటయ్య సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, కోశాధికారి మరికంటి రాంగోపాల్, డి.సి నూకల ప్రసాదు మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కట్ల సురేష్ ,తాడికొండ రాము తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో వైరా మండలానికి మరిన్ని సేవలు చేయాలని భగవంతుడు వారికి ఆరోగ్య నివ్వాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ద్వారా మతోన్మాదాన్ని పెంచుతున్న చర్యలకు వ్యతిరేకంగా పోరాడాలి...

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ పిలుపు ...

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 27 (అక్షరంన్యూస్)**




సోషల్ మీడియా ద్వారా మతోన్మాదాన్ని పెంచుతున్న చర్యలకు వ్యతిరేకంగా పోరాడాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ పిలుపు దేశంలో మతోన్మాద శక్తులు సోషల్ మీడియాని వాడటం ద్వారా ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నాయని ప్రజల ఐక్యత కోసం మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా సోషల్ మీడియా వారియర్స్ పనిచేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ పిలుపునిచ్చారు.
స్థానిక సుందరయ్య భవన్లో రెండో రోజు సిపిఎం సోషల్ మీడియా రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. సోషల్ మీడియా రాష్ట్ర బాధ్యులు పిట్టల రవి అధ్యక్షతన క్లాసులు జరిగినవి. దేశంలో కొన్నిమీడియా కొద్ది మంది చేతుల్లో బంధీగా మారిందని వాటిని ఉపయోగించుకొని పాలక పార్టీలు ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదని అన్నారు. సోషల్ మీడియా సామాన్య ప్రజల చేతుల్లో ఆయుధమని తమ సమస్యను వెలుగెత్తి చాటటానికి అభిప్రాయాలను పంచుకోవడానికి ప్రజా వేదిక ఉపయోగపడుతుందన్నారు. దాన్ని మతోన్మాద సంస్థలు విచ్ఛిన్నకర శక్తులు తమ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నవని అబద్ధ ప్రచారాన్ని తప్పుడు న్యూస్ వ్యాప్తి చేస్తున్నాయని ఆరోపించారు. వాటిని తిప్పి కొట్టి ప్రజల గొంతుగా సోషల్ మీడియా కార్యకర్తలు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా రాష్ట్ర బాధ్యులు జగదీష్, వై విక్రం, సుందర్ ,యాటలసోమన్న , శంకర్ ,నర్సిరెడ్డి, గొడుగు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలి

### జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలి– జిల్లా కలెక్టర్: జితేష్ వి పాటిల్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.27/అక్షరం న్యూస్**

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో జ్వరాలు ప్రభలి ఉన్నాయో గుర్తించి రోగులను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి సమయంలో వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ పి పాటిల్ సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఎల్.భాస్కర్ నాయక్ తో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని ఆరోగ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పట్టణ , గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని, పట్టణ ప్రాంతాల్లో, గ్రామాల్లో,ఎక్కువ జ్వరాలు ఉన్నాయో గుర్తించి రోగులను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి సమయంలో వైద్యం అందించాలన్నారు. బరువు తక్కువ పిల్లల్ని గుర్తించి పౌష్టికాహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రాథమిక , మాతాశిశు ఆరోగ్య కేంద్రాల్లో సీజేరియన్ అపరేషన్లను తగ్గించాలని, సాధారణ కాన్పుల శాతాన్ని పెంచాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోఏదైనా సమస్యలు వస్తే వారి దృష్టికి తీసుకురావాలని, పాఠశాలల్లో 6 ఔషధ మొక్కలు నాటాలని, పిల్లలకు సంప్రదాయ మందుల గూర్చి అవగాహన కల్పించాలని సూచించారు. టీ హబ్ పరీక్షా కేంద్రంలో తక్కువ సమయంలో ఫలితాలు వచ్చేలా చూడాలని, టీ హబ్ వారు రూట్ మ్యాప్ తయారు చేసి మెడికల్ ఆఫీసర్ కి ఇవ్వాలని ,ఎన్సిడి స్క్రీనింగ్ 100శాతం పూర్తి చేయాలని, గర్భవతుల నమోదు 100శాతం అవ్వడానికి అర్బన్ లో ఆర్ పి, మహిళా సమాఖ్య ,మెప్మా, ఏపిఎం ,ఆర్ పి ఎస్ ,తో సమన్వయ మీటింగ్ నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బాలాజీ, డాక్టర్ మధువరన్, డాక్టర్ రాకేష్, డాక్టర్ స్పందన ,డాక్టర్ కళ్యాణ్, మరియు జిల్లాలోని వైద్యాధికారులు పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టి. లో ఉద్యోగ ప్రణాళికలపై అవగాహనా సదస్సు..



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 27 (అక్షరంన్యూస్)**

మన భవిష్యత్తు నేడు మనం చేసే చర్యలపై ఆధారపడి ఉంటుందని యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలియజేసారు. స్థానిక కళాశాలలో మంగళవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, వాటి కోసం రచించవలసిన ప్రణాళికలపై అవగాహనా సదస్సులో కృష్ణ ప్రసంగిస్తూ కళాశాలలో చేరిన మొదటి రోజునుండే విద్యార్థులు తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, తద్వారా పోటీ ప్రపంచంలో మనుగడ సులభతరమవుతుందని విద్యార్థులకు దిశానిర్దేశం చేసారు.ఈ అవగాహనా సదస్సులో ఒరాకిల్, హెరేడియస్ మరియు వోడ్మేడ్ వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిదులను పిలిపించి, వారి అనుభవాలను, వారి ప్రణాళికలను విద్యార్థులతో పంచుకోవడం ద్వారా విద్యార్థులకు మార్గనిర్దేసం కలిగించామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తెలిపారు.లెర్నింగ్ పాత్స్, ఆన్లైన్ ప్లాట్ఫామ్స్, ఓపెన్ సోర్స్ వంటి ఆధునిక వనరుల గురించి విద్యార్థులకు అవగాహస కలిగించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా"జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులను వారు సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శతాబ్ది చక్రబోర్తి, అప్లికేషన్ డెవలపర్, ఒరాకిల్, యాష్ గుప్త, అసోసియేట్ సాఫ్ట్వేర్ ఇంజనీర్– 2, హైరాడస్, జయకుమార్ రెడ్డి, సాఫ్ట్వేర్ ఇంజనీర్– 2, మాడ్మెడ్ ఇండియా, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్యుల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా...రెండో రోజు ప్రచారంలో మిట్టపల్లి కిరణ్ కుమార్

**ఖమ్మం/ వైరా ఆగస్టు 27 (అక్షరంన్యూస్)**



ఆర్యవైశ్య వైరా మండల అధ్యక్షుని పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థి మిట్టపల్లి కిరణ్ కుమార్ తో పాటు రెండో రోజు పలువురు నాయకులతో కలిసి కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి తమకు ఒకటో నెంబర్ గుర్తుపై మీ ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు... ఆర్య వైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఆర్యవైశ్యుల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని కిరణ్ కుమార్ హామీ ఇచ్చారు.యువకుడునైనా నాపై నమ్మకం ఉంచి అవకాశం ఇస్తే నిస్వార్ధంగా పనిచేసి సంఘం అభివృద్ధికి దోహదపడతానని మిట్టపల్లి కిరణ్ కుమార్ హామీ ఇచ్చారు. బ్యాలెట్ లో ఒకటో నెంబర్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి తనను గెలిపించాలని కోరారు.. ఈ ప్రచార కార్యక్రమంలో, కొల్లా రాంబాబు, సముద్రాల మురళి కృష్ణ, చల్లా వెంకటరమణ,మాలే ఉదయ్ తేజ, మిట్టపల్లి విజయ్ కుమార్, తెల్లాకుల సందీప్, దారా కృష్ణ, బోనాల సాయి నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## కమజన సేవా సమితి వైరా, బోడిపుడి వైద్య శిబిరం...

### ఈ నెల30 తారీఖు బస్వతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీఛార్జ్ ఇన్స్టిట్యూషన్ వారిచే ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం...



**ఖమ్మం/ వైరా ఆగస్టు 27 (అక్షరంన్యూస్)**

కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ హైదరాబాద్ ,ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా, కమజన సేవా సమితి వైరా, బోడిపుడి వైద్య శిబిరం వైరా, వారి ఆధ్వర్యంలో ఈ నెల30 తారీఖు బస్వతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీఛార్జ్ ఇన్స్టిట్యూషన్ వారిచే ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేయనంది దీనికి సంబంధించి మంగళవారం కమ్మజన సేవా సమితి ఆధ్వర్యంలో కరపత్రం రిలీజ్ చేయటంతో పాటుగా ఈ కార్యక్రమాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కమజన సేవా సమితి అధ్యక్షులు చింతనపు వెంకటయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కట్ట కృష్ణార్జున రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, కర్నాటి హనుమంతరావు, సూర్యదేవరా శ్రీధర్, లగడపాటి ప్రభాకర్, చింత నిప్పు రాంబాబు, కొమ్మినేని అశోక్, ఏనుగ హనుమంతరావు, పరుచూరి రాము తదితరులు పాల్గొన్నారు.

### షరతులు లేకుండా నిర్దిష్ట గడువులోగా

# రుణమాఫీ పూర్తి చేయాలి..



ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రైతులు ధర్నా

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 27 ( అక్షరంన్యూస్)**

రెండు లక్షల వరకు రుణమాఫీ ఏకకాలం లో చేస్తామని ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానం ప్రకారం షరుతుల లేకుండా నిర్దిష్ట గడువులోగా రుణమాఫీ పూర్తి చేయాలి అని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా , తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు మాట్లాడుతూ రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 567 లో అనేక నిబంధనలు విధించడం వల్ల రైతులు రుణమాఫీ పోందలేని పరిస్థితి నెలకొంది అన్నారు. రుణమాఫీ అమలులో అనేక నిబంధనలు విధించి రైతుల సంఖ్య కుదింపు చేయడం సరికాదని షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు రోజుకు ప్రకటన చేయడంతో రైతుల్లో గందరగోళం నెలకొంది అని అన్నారు. ఇప్పటివరకు 22 లక్షల రైతు ఖాతాలో 17వేల 933 కోట్లు జమ చేసినట్లుగా ప్రభుత్వం ప్రకటించింది ఎన్నికల నాడు ఏకకాలంలో 2 లక్షల రూపాయలు వరకు రైతు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి ఆచరణలో అనేక కొర్రిలు పెట్టి రైతు రుణమాఫీ 40 శాతం కూడా పూర్తి చేయలేదు అన్నారు.ఖమ్మం జిల్లాలో 3 లక్షల 71, వేల 157 మంది రైతులు అర్హుల జాబితాలో ఉంటే మూడు విడతల్లో కలిపి ఒక లక్ష 15 వేల 343 మంది రైతులకు రుణమాఫీ అయింది అన్నారు రాష్ట్రంలో 42 లక్షలు రైతుల అర్హులుగా ఉంటే కేవలం 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయింది మన ఖమ్మం జిల్లాలో 2 లక్షల 55 వేల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారు. మండలం, బ్యాంకులు, సోసెటి వారీగా పరిశీలిస్తే కొన్నిచోట్ల పది పదిహేను శాతం కూడా రుణమాఫీ కాలేదు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ కోసం విడుదల చేసిన జీవో 567 సవరించి రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలి అని రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పహాణ నకల మీద రుణం తీసుకుని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని,గతం లో పాస్ పుస్తకాలు ఉండి రుణం తీసుకుని ప్రస్తుతం పాసుపుస్తకాలు లేని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు రైతు బంధు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ జరిగినప్పుడు రుణమాఫీ లో సాంకేతిక సమస్యలు అంటూ కాలయాపన చేయడం సరికాదు అని సుదర్శన్, హేమంతరావుఅన్నారు. రుణమాఫీ కాక కొందరు రైతులు, రుణమాఫీ వచ్చి తిరిగి రుణాలు మంజూరు కాక మిగతా రైతులు పొలాలు వదిలి బ్యాంకులు చూట్టూ , వ్యవసాయ శాఖ కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు అని అన్నారు తుది విడత గడువు ప్రకటించి ఆలోపు బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.


**రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం లో చర్చించి రుణమాఫీ కోసం నిర్దిష్ట గడువు ప్రకటిస్తాం :– వ్యవసాయ మంత్రి తుమ్మల**

జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించిన సమయం లో కలెక్టరేట్ లోపల ఉన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులు ఆందోళన వద్దకు వచ్చి రైతులతో మాట్లాడారు ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పదేళ్ల రుణమాఫీ సక్రమంగా అమలు కాలేదు అని, రుణమాఫీ లో జరిగిన తప్పులను కాగ్ నివేదిక తప్పుపడుతూ నివేదిక ఇచ్చిన పరిస్థితి లో గత తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం అన్నారు, ఈరోజు నుంచి వ్యవసాయ శాఖ అధికారులు రైతుల ఇంటి వద్ద కు వచ్చి యాప్ లో రిపోర్ట్ చేస్తారని, రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న రైతులకు రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని, ఈ లోపు రెండు లక్షల రూపాయలు లోపు అప్పు ఉన్న రైతుల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ కార్యదర్శి బొంతు రాంబాబు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, కార్యదర్శి,కొండపర్తి గోవిందరావు నాయకులు ఎండీ మౌలానా, పొన్నం వెంకటేశ్వరరావు,బండి రమేష్, దుగ్గి కృష్ణ తాళ్ళపల్లి కృష్ణ,చింత నిప్పు చలపతిరావు, వాసిరెడ్డి ప్రసాద్, ఎస్ కె మీరా , భూక్యా లక్ష్మా, భూక్యా వీరభద్రం,మడుపల్లి గోపాలరావు, రాంమూర్తి,మేకల శ్రీనివాసరావు తమ్మిశెట్టి వెంకటేశ్వరరావు, సుదర్శన్ రెడ్డి,గోడవర్తి నాగేశ్వరరావు, మల్లెంపాటి రామారావు, శీలం సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## న్యాయం కోసం తల్లికూతుళ్ల ప్రదక్షిణలు

### మనుమరాలు పిర్యాదుతో తాతపై కేసు నమోదు



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 27 (అక్షరం న్యూస్):**

తమకు న్యాయం చేయాలని తల్లికూతుళ్లు మండలం చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నా ఎవరు కనికరించడం లేదని సిరికొండ మణెమ్మ అనే మహిళ ఆవేదన వ్యక్తం చేస్తుంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన మణెమ్మ మీడియాతో మాట్లాడుతూ తన గోడు వెళ్లబోసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. భర్త సిరికొండ సంపత్ గత కొన్నేండ్ల క్రితం మృతి చెందాడు. అప్పటి నుండి కూతురుతో కలిసి గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తుంది. ఆమె భర్త ద్వారా కొంత భూమి వారసత్వంగా వచ్చింది. ఇంకా భర్త వాటాకు రావాలసిన కొంత భూమి అత్తమామల పేరుపై మిగిలిపోయింది. ఆ భూమి తమకు రిజిస్ట్రేషన్ చేయాలని కొన్నేండ్లుగా అడుగుతూ వస్తున్నారు. కాగా మామ ఆయన మిగిలిన కొడుకులు కలిసి తనకు భర్త నుండి సంక్రమించిన భూమిని కూడా సాగు చేయనీయకుండా అడ్డుకుని గతంలో దాడిచేసి కొట్టారని వాపోయింది. ఇదే సమస్యపై చాలా కాలంగా పోరాటం చేస్తూ, తనను కొట్టిన వారిపై కేసు విషయం తెలుసుకునేందుకు సోమవారం పోలీస్ స్టేషన్ కు వెళ్లింది. ఈ క్రమంలో ములుకనూరు ఎస్ఐ సాయిబాబు మీకు రావాలసిన భూమి మీ అత్తమామలతో మాట్లాడి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అత్త పేరుపై ఉన్న భూమి పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడించి రిజిస్ట్రేషన్ కు ఒప్పించారు. ఇదే క్రమంలో రూ. 50 వేలకు తనఖాలో ఉన్న అత్త పాసు పుస్తకం తీసుకురావాలని నిబంధన పెట్టి డబ్బులు కట్టించారు. రిజిస్ట్రేషన్ చేయాలని అడిగితే తిరిగి దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తుంది.ఎస్ఐ దగ్గరకు వెళ్తే వారు రిజిస్ట్రేషన్ చేయకపోతే నేను ఏం చేయాలని అంటున్నారని వాపోయారు. మొదట సమస్యను పరిష్కరిస్తానని చెప్పి ఇప్పుడు మమ్మల్ని మధ్యలోనే వదిలేసారని అంటున్నారు. ఈ భూ వివాదంలో పొలం సాగుచేస్తుంటే తమపై దౌర్జన్యం చేసి తిట్టాడని సిరికొండ భూమయ్యపై మణెమ్మ కూతురు సిరికొండ శ్రావణి ఈనెల 21న ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.

## నిడిగొండ పీఏసీఎస్ కార్యాలయం ముందు రైతుల అందోళన

### రిటైర్డ్ సీఈవో ఆక్రమాలపై రైతుల అగ్రహం

### పీఏసీఎస్ సొమ్మును మింగిన తండ్రీ కొడుకులపై చర్యలు తీసుకోవాలి



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ), ఆగస్టు 27:**

రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రూ.2 లక్షల రుణమాఫీ కాని రైతులు మంగళవారం అందోళనకు దిగారు. ఇంతకు ముందు తీసుకున్న రుణా లు చెల్లించినా,చెల్లించనట్లు బకాయిలు చూపిస్తు పీఏసీఎస్ లో పలు అక్రమాలకు పాల్పడిన రిటైర్డ్ సీఈవో పెద్దగోని రాజయ్యతో పాటు మొన్నటి వరకు సీఈవోగా పని చేసిన పెద్దగోని రాజ్ కుమార్ పై చర్యలు తీసుకొని మింగిన సొమ్మును రికవరీ చేయాలని డీసీవోను రైతులు డిమాండ్ చేశారు. నిడిగొండ పీఏసీఎస్ పరిదిలో 11 గ్రామాల పరిధిలో 3760 మంది సభ్యులు ఉన్నారు, రుణమాపీకి 554 మంది రైతులు అర్హులని గుర్తించి, వారికి రూ.2.55 కోట్లు మాఫీ చేయాలని ప్రభుత్వానికి నివేదించిన, రైతుల అధార్ కార్డు నెంబర్ నమోదు తదితర తప్పిదల వల్ల 554 మంది రైతులలో ఇద్దరు రైతులకు మాత్రమే రుణమాఫీ అయింది. సోసైటీ సీఈవో తప్పిదం వల్లనే అర్హులైన రైతులకు సైతం రుణమాఫీ వర్తించకుండ పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ సీఈవో రాజయ్య గత పీఏసీఎస్ పాలకవర్గంతో తీర్మాణం చేయించి మరి తన కొడుకును సీఈవోగా నియమించుకున్నాడని, తండ్రి, కొడుకులు సొసైటీలో మింగిన సొమ్మును రికవరీ చేయాలని రైతులు డీసీవోతో వాగ్వాదానికి దిగారు. పీఏసీఎస్ చైర్మన్ గంగిడి నర్సింహా రెడ్డి రుణమాపీ కాని రైతులందరికి రుణమాఫీ జరిగేటట్లు చేస్తానని, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చిన రైతులు ససేమిరా ఒప్పుకోలేదు.కాగా సొసైటీ అవకతవకలపై విచారణకు వచ్చిన డిసీఓతో రైతులు వాగ్విధానానికి దిగారు,దీంతో పోలీసులు అందోళన చేస్తున్న రైతులకు నచ్చజెప్పి శాంతింపచేశారు.

## ప్రేమ పేరుతో మోసం చేసిన యువకుడి అరెస్ట్



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 27(అక్షరం న్యూస్):**

యువతిని ప్రేమించి సహజీవనం చేసి తప్పించుకుని తిరుగుతున్న యువకుడిని పోలీసులు అరెస్టు చేసి సోమవారం రిమాండ్ కు తరలించారు. ములుకనూరు ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల మేరకు.. ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చిన్న కొండెపూడికి చెందిన చిడిపి చంద్రకళను హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు గ్రామానికి చెందిన బొల్లంపల్లి రంజిత్ ప్రేమ,పెళ్లి పేరుతో సహజీవనం చేసాడు. తనను ప్రేమించి మోసం చేసి తప్పించుకు తిరుగుతున్న యువకుని పై చంద్రకళ ఈనెల 20న ముల్కనూర్ పోలీసులకు పిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టి యువకుడు రంజిత్ ను ఈ నెల 26 అరెస్ట్ చేసారు. కోర్టు ముందు హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ సాయిబాబు తెలిపారు.

# కొనసాగుతున్న కాళేశ్వరం కమిషన్ విచారణ



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

కాళేశ్వరం లిఫ్టుల్లో అవినీతి, అక్రమాలు, నాణ్యతా లోపాలపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు జస్టిస్ పీసీ చంద్రఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది.మేడిగడ్డ ప్రాజెక్టు కుంగుబాటుకు కారణం రాఫ్ట్ కింద పలు సమస్యల వల్ల జరిగింది అన్నట్లు మిషన్ ముందు ఇంజనీర్లు చెప్పారు. సికెండ్ ఫైల్స్, అలాట్మెంట్ డివియేషన్ వల్ల సమస్య వచ్చింది అన్నట్లు ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. డిజైన్ల అప్రూవల్ తర్వాత అన్నారం గ్యారేజీ మోడిఫికేషన్ జరిగిందని కమిషన్ముందు ఇంజనీర్ ఒప్పుకున్నారు. అయితే రామగుండం ఈసీ లేఖపై మాత్రం కమిషన్ ముందు ఇంజనీర్ దయాకర్ రెడ్డి స్పష్టత లేని సమాధానం చెప్పినట్లు తెలుస్తోంది. హై పవర్ కమిటీలో సీడీఓ అధికారులు సభ్యులుగా ఉన్నారు అని ఇంజనీర్లు ఒప్పుకున్నారు. డిజైన్లు తయారు చేసే ముందు సైట్ విజిట్ ఖచ్చితంగా చేయనక్కర్లేదు అని కమిషన్ ముందు వారు చెప్పారు. అన్నారం సుందిళ్ల బ్యారేజీల లొకేషన్ మారినట్లు కమిషన్కు అధికారులు చెప్పారు. అయితే మేడిగడ్డ లొకేషన్ మారలేదని తాజా మాజీ ఇంజనీర్లు.. కమిషన్ ముందు స్పష్టం చేశారు. సీడీఓ – ఎల్అండ్టీ వేరువేరుగా డిజైన్లు తయారుచేసి ఫైనల్ అప్రూవల్కు అన్ని ఒకే దగ్గర చేసినట్లు ఇంజనీర్లు తెలిపారు. మూడు బ్యారేజీలకు సంబంధించి డిజైన్లలో ఎలాంటి సమస్య లేదని నిబంధనల ప్రకారమే డిజైన్లు ఉన్నాయని ఇంజనీర్లు వెల్లడించారు.మరోవైపు మాజీ జల వనరుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మెన్ వి ప్రకాష్ బీఆర్కే భవన్లో మీడియాతో మాట్లాడుతూ.. 37 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందన్నారు. రఘు, వేధిర్ శ్రీరామ్ సీడబ్ల్యూసీ అంశాలను వక్రీకరించారని తెలిపారు. తాను కమిషన్ ముందు అఫిడవిట్ దాఖలు చేశానన్నారు. తుమ్మిడిహట్టి నిర్మాణం సాధ్యం కాదు అని వివరాలు ఇచ్చినట్లు తెలిపారు. తుమ్మడిహెట్టిపై కాగ్ ఆక్షేపాలను కమిషన్కు తెలియజేసినట్లు చెప్పారు. అఫిడవిట్ పరిశీలన తరువాత మళ్ళీ పిలుస్తామని కమిషన్ అన్నదన్నారు. నిజమైన దోషులకు శిక్ష పడాలి అనేదే తమ ఉద్దేశమని వి.ప్రకాష్ పేర్కొన్నారు.

## కవిత పర్మినెంట్‌గా జైల్‌లో ఉండాలా?...తలసాని ఆగ్రహం



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాదాపు ఐదు నెలలుగా తీహాడ్ జైలులో ఉన్న కవిత.. సుప్రీం బెయిల్ మంజూరు చేయడంతో విడుదలకానున్నారు. కవితకు సుప్రీం బెయిల్ మంజూరు చేయడంపై ఆ పార్టీ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...కవితకు బెయిల్ రావడం సంతోషంగా ఉందన్నారు. ఇది మోటివేటెడ్ కేసని స్పష్టత వచ్చిందన్నారు. 11మందిని అప్రువర్స్‌గా మార్చారన్నారు. వందల కోట్ల కేసని చెప్పి ఒక్క రూపాయి రికవరి చేయలేదని జడ్జిలే స్పష్టంగా చెప్పారన్నారు. బెయిల్ వచ్చిన తర్వాత కొందరు చేస్తున్న కామెంట్స్ మంచిది కాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అవమానించేలా మాట్లాడటం సరికాదన్నారు. బాధ్యతగల వ్యక్తులు మాట్లాడటం మంచిదికాదన్నారు. కేసులో ఉన్నవారందరికీ బెయిల్ వచ్చిందని.. కవితకు ఎలా బెయిల్ వచ్చింది అనడం హాస్యాస్పదమన్నారు. అంటే కవిత పర్మనెంట్‌గా జైల్‌లో ఉండాలా? అంటూ మండిపడ్డారు. న్యాయమూర్తులను అవమానించేలా మాట్లాడటం బాధాకరమని తలసాని శ్రీనివాస్ అన్నారు.సుప్రీం కోర్టుకు ధన్యవాదాలు: దాసోజు.. దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ.. కవితకు బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు న్యాయమూర్తులు ఈడీ ,సీబీఐల దర్యాప్తు తీరును తీవ్రంగా ఆక్షేపించాయని.. వారి వ్యాఖ్యలతో ఈ కేసు నిలవదని స్పష్టమైందన్నారు. కవిత ఓ ఫైటర్ అని చెప్పుకొచ్చారు. జైలు నుంచి విడుదలయ్యాక పార్టీ బలోపేతం కోసం ఆమె పోరాటం కొనసాగుతుందన్నారు. బీజేపీతో పొత్తులో భాగంగానే కవితకు బెయిల్ వచ్చిందని కాంగ్రెస్ నేతలు మతి స్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు వాదనకు నిలవవన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఇండియా కూటమిలో భాగస్వామి అని..ఆ పార్టీ నేత సిసోడియాకు ఇదే కేసులో బెయిల్ వస్తే కాంగ్రెస్ స్వాగతించి కవిత విషయం వచ్చే సరికి వేరే విధంగా మాట్లాడటం ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీ ఆప్ కుమ్మక్కయినట్టాఅని ప్రశ్నించారు. తప్పుడు వాదనలతో కాంగ్రెస్ ప్రజల్లో మరింత పలుచన కావొద్దని హితవుపలికారు.బీఆర్ఎస్‌కు బీజేపీతో ఎలాంటి పొత్తు ఉండదని దాసోజు శ్రవణ్ మరోసారి స్పష్టంచేశారు.

## ఎట్టకేలకు కల్వకుంట్ల కవితకు బెయిల్




న్యూఢిల్లీ: (అక్షరంన్యూస్)

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్టై జైలులో ఉన్న బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఎట్టకేలకు ఊరట కలిగింది. సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కవితకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. దాంతో గత 150 రోజులకు పైగా జైలులో ఉన్న కవిత బెయిల్ మీద బయటకు వస్తోన్నారు. ఈడీ కేసులో మాత్రమే కవితకు బెయిల్ లభించింది. సీబీఐ కేసులో కూడా బెయిల్ రావాల్సి ఉంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత ప్రమేయం ఉందని మార్చి 15వ తేదీన సాయంత్రం ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆ రోజు రాత్రి ప్రత్యేక విమానంలో కవితను ఢిల్లీకి తరలించారు. ఆ రోజు నుంచి కవిత తీహార్ జైలులో ఉన్నారు.

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కీలక పరిణామాలు

లిక్కర్ స్కామ్‌లో కవితను మార్చి 15వ తేదీన అరెస్ట్ చేశారు. 10 రోజుల ముందు ఈడీ అధికారులు నోటీసులు అందజేశారు.2022 జూలై నెలలో లిక్కర్ స్కామ్ వెలుగులోకి వచ్చింది. 5 నెలల తర్వాత డిసెంబర్ 11వ తేదీన.. సీఆర్పీపీసీ 160 కింద కవితకు నోటీసులు ఇచ్చి ఇంట్లో సీబీఐ అధికారులు విచారించారు. 7 గంటలపాటు సుదీర్ఘంగా ప్రశ్నించి, వాంగ్మూలం నమోదు చేశారు.

సీబీఐ తర్వాత రంగంలోకి దిగిన ఈడీ.. 2023 మార్చి11వ తేదీన ఈడీ విచారణకు హాజరైన కవిత.2023 మార్చి 16, 20, 21వ తేదీల్లో కవితను ఢిల్లీలో విచారించిన ఈడీ అధికారులులిక్కర్ పాలసీ కేసులో 2024 ఏప్రిల్ 15వ తేదీన కవితను అరెస్ట్ చేసిన సీబీఐ 5 నెలలుగా రిమాండ్ ఖైదీగా కల్వకుంట్ల కవిత11 కేజీల బరువు తగ్గిన కవిత జైలులో కవిత అస్వస్థతకు గురయ్యారు. ఆస్పత్రిలో చికిత్స కూడా తీసుకున్నారు.


క్కర్ పాలసీ అంటే..2021 ముందు వరకు ఢిల్లీలో మద్యం దుకాణాలను అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వమే నిర్వహించేది. తర్వాత కొత్త లిక్కర్ పాలసీ తీసుకొచ్చింది. ఢిల్లీలో ఉన్న 32 జోన్లలో 849 మద్యం షాపులు తెరవాల్సి ఉంది. ఒక్కో మండలంలో 27 మద్యం షాపులు ఉండేలా.. 8 నుంచి 10 వార్డులుగా విభజించారు. ఎక్సైజ్ పాలసీ నిబంధనలకు లోబడి మాల్స్, కమర్షియల్ కాంప్లెక్స్, షాపింగ్ కాంప్లెక్స్‌లో వైన్ షాపులు తెరిచేందుకు అనుమతి ఇచ్చారు. 2022 నవంబర్ 17వ తేదీన ఎక్సైజ్ పాలసీ అమలు చేశారు. పాలసీ అమలు చేయడానికి 2 రోజుల ముందు లెఫ్టినెంట్ గవర్నర్ అనిల్ బైజాల్ తన వైఖరి మార్చుకున్నారని అప్పటి డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా ఆరోపించారు. ఆ తర్వాత ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వచ్చినా వీకే సక్సేనా ఎక్సైజ్ పాలసీ 2021-22లో నిబంధనల ఉల్లంఘనలు ఉన్నాయని సీబీఐ విచారణకు సిఫార్సు చేశారు. ఢిల్లీ విద్యాశాఖ, ఎక్సైజ్‌శాఖ మంత్రిగా ఉన్న మనీశ్ సిసోడియాను కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా సీబీఐ పేర్కొంది. మద్యం పాలసీలో క్విడ్‌ప్రోకో జరిగిందని ఆరోపించింది. ఎక్సైజ్ అధికారులు, రాజకీయ నేతలకు కోట్ల రూపాయల ముడుపులు అందాయని పేర్కొంది. సిసోడియాకు అనుచరుడు దినేశ్ అరోరాకు చెందిన రాధా ఇండస్ట్రీస్ ఖాతాలకు కోటి రూపాయలు ముడుపులు అందాయని సీబీఐ తెలిపింది.

కీలక భేటీ..2021 మే నెలలో ఢిల్లీ గౌరి అపార్ట్ మెంట్ వద్ద జరిగిన సమావేశంలో పిళ్లై, అభిషేక్, బుచ్చిబాబు, ఆప్ నుంచి విజయ్ నాయర్ పాల్గొన్నారని ఈడీ తెలిపింది. జూన్‌లో వీరు ఇండో స్పిరిట్స్ అధినేత సమీర్ మహేంద్రు, శరత్ చంద్రారెడ్డి మధ్య సమావేశం ఏర్పాటు చేశారని ఈడీ పేర్కొంది. 2021 సెప్టెంబర్‌లో పిళ్లై, బుచ్చిబాబు, అభిషేక్ తాజ్ మాన్ సింగ్ హోటల్‌లో బినయ్ బాబు, మాగుంట శ్రీనివాసులరెడ్డితో కలిసి లిక్కర్ వ్యాపారం గురించి డిస్కష్ చేశారని వివరించింది. హోటల్ రికార్డులు, వీడియో ఫుటేజీ ఆధారాలు ఉన్నాయని తెలిపింది. ఆ తర్వాత హైదరాబాద్ ఐటీసీ కోహినూర్‌లో భేటీ అయ్యారని.. రూ.321 కోట్లను అభిషేక్, దినేశ్ అరారో కలిసి ఆప్‌కు బదిలీ చేశారని వివరించింది. ఒప్పందంలో భాగంగానే సమీరు మహేంద్రకు చెందిన ఇండో స్పిరిట్స్‌లో సౌత్ గ్రూపునకు దక్కిన 65 శాతం వాటాలో పిళ్లైకు 32.5 శాతం దక్కిందట. ఇతను కవిత బినామీ అని చెప్పింది. ఇండో స్పిరిట్ కంపెనీలో షేర్ హోల్డర్‌గా కవిత కాగితాల మీద చూపించడానికి రూ.3.20 కోట్లలో రూ.కోటి సమకూర్చారని తెలిపింది. 9 రిటైల్ జోన్లకు లైసెన్స్ రావడానికి పిళ్లై.. ఆప్ పెద్దలు, సౌత్ గ్రూపు సభ్యులకు మధ్యవర్తిగా వ్యవహరించారట.

ఒప్పందం ఇలా.. భాగంగా హోల్ సేల్ లిక్కర్ కంపెనీల లాభాల వాటా 12 శాతం పెంచుతూ ఢిల్లీ ఎక్సైజ్ పాలసీలో మార్పులు జరిగాయని ఈడీ తెలిపింది. తొలి మూడు స్థానాల్లో నిలిచి, లైసెన్స్ పొందిన ఇండో స్పిరిట్స్, బ్రిండ్ కో, మహదేవ్ లిక్కర్స్ వ్యాపారం రూ.3500 కోట్లుగా అంచనా వేశారు.

## జన్వాడ ఫాంహౌస్

### కొలతలు తీస్తున్న హైడ్రా అధికారులు



హైదరాబాద్: (అక్షరంన్యూస్)

రంగారెడ్డి జిల్లాలోని జన్వాడ ఫాంహౌస్ పై సర్కార్ యాక్షన్ షురూ అయింది. ఫాంహౌస్ ను పరిశీలించారు ఇరిగేషన్ అధికారులు. ఫాంహౌస్ ను కొలుస్తున్నారు అధికారులు, సిబ్బంది. కవితకు బెయిల్.. పార్టీల మధ్య పంచాది ఇప్పటికే జన్వాడ ఫాంహౌస్ ను కూల్చొద్దంటూ హైకోర్టుకు వెళ్లారు బీఆర్ఎస్ నేత, కేటీఆర్ సన్నిహితుడు ప్రదీప్ రెడ్డి. ఐతే సిటీలో చెరువుల కబ్జా, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై రూల్స్ ప్రకారమే వెళ్లాలని ప్రభుత్వానికి సూచించింది హైకోర్టు. రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం జన్వాడ గ్రామం సర్వే నంబర్ 311 (311/7)లో 1,210 చదరపు గజాల్లోని 3,894 చదరపు అడుగులతో నిర్మించిన ఫామ్?హౌస్ ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ లో నిర్మించారని గత కొన్ని రోజులుగా ఆరోపణలు వస్తున్నాయి. అయితే ఈ ఫామ్ హౌస్ తనది కాదన్నారు. తన ఫ్రెండ్ ఫామ్ హౌజ్ ను లీజుకు తీసుకున్నానని చెప్పారు.




హైదరాబాద్: (అక్షరంన్యూస్)

బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మాణాలు చేపడితే ఎవరినీ వదిలిపెట్టమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. హైడ్రాలో మెంబర్స్ గా మంత్రులు ఉన్నారు..అయినా సరే వారివి అక్రమనిర్మాణాలు అని తేలితే కూల్చేస్తామని హెచ్చరించారు.ఒవైసీకి చెందిన ఫాతిమా కాలేజీ, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి కాలేజీ ల పై చాలా ఫిర్యాదులు వస్తున్నాయి.. ఇప్పటికే విచారణ ప్రారంభించామన్నారు.చెరువుల్లో నిర్మాణాలు చేసుకునేందుకు పర్మిషన్ ఇచ్చిన అధికారులను గుర్తించాం.. వారిని త్వరలోనే జైలుకు పంపుతామన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ను ప్రారంభించబోతున్నామన్నారు. హైడ్రా ఎవరికీ నోటీసులు ఇవ్వరు.. అక్రమంగా కట్టుకున్నారు అని విచారణలో తేలితే వెంటనే కూల్చివేస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.

# మెంతికూర-మరమరాలతో...

**కావలసినవి:** మెంతికూర: మూడు కప్పులు, కొత్తిమీర తరుగు: అరకప్పు, మరమరాలు: రెండు కప్పులు, పచ్చిమిర్చి: రెండు, అల్లం: చిన్నముక్క, వెల్లుల్లి రెబ్బలు: ఆరు, జీలకర్ర: చెంచా, దనియాలు: టేబుల్‌స్పూను, ఉల్లిపాయ ముక్కలు: కప్పు, నువ్వులు: రెండు టేబుల్‌స్పూన్లు, పసుపు: పావుచెంచా, ఉప్పు: తగినంత, కారం: చెంచా, ఆమ్‌చూర్‌పొడి: చెంచా, సెనగపిండి: కప్పు, నూనె: వేయించేందుకు సరిపడా.

**తయారీ విధానం:** ముందుగా పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి, జీలకర్ర, దనియాలు మిక్సీలో వేసుకుని మెత్తగా చేసుకోవాలి. అలాగే మరమరాలను ఓ గిన్నెలో వేసుకుని అవి మునిగేలా నీళ్లు పోయాలి. అయిదు నిమిషాలయ్యాక మరమరాలను గట్టిగా పిండి గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులో సెనగపిండి, నూనె తప్ప మిగిలిన పదార్థాలన్నీ వేసుకుని కలుపుకోవాలి. ఇప్పుడు సెనగపిండి, చెంచా నూనె వేసి మరోసారి కలిపి మూత పెట్టాలి. అయిదు నిమిషాలయ్యాక చేతికి నూనె రాసుకుంటూ చిన్నచిన్న వడల్లా అద్దుకుని కాగుతున్న నూనెలో ఎర్రగా వేయించుకుని తీసుకోవాలి.



# తియతియ్యని మంచుకొండలు!



కేకు...

ఒకప్పుడు పుట్టినరోజునాడే కోసేవారు. కానీ ఇప్పుడు పెళ్లిరోజు కానివ్వండీ, చిన్న గెట్ టు గెదర్ అవనివ్వండీ, ఆఫీసులో పార్టీ ఉద్యోగంలో ప్రమోషన్...ఇలా సందర్భం ఏదయినా కేకు తప్పనిసరిగా ఉండాలంటున్నారు. ఎన్ని ఏర్పాట్లు చేస్తున్నా కేకు లేనిదే ఆ వేడుకకి నిండుదనం రాదంటూ చెప్పకనే చెప్పేస్తున్నారు. ఆ వేడుకలకు తగినట్లుగా కేకులూ కోరుకున్న డిజైన్లలో వచ్చేస్తూ అబ్బురపరుస్తున్నాయి. తాజాగా ఆ డిజైన్లలో ఈ 'స్నో - మౌంటెయిన్' థీమ్ కేకులూ చేరిపోయి... మంచు ప్రాంతాల్ని ఇష్టపడేవారిని మురిపించేస్తున్నాయి. ఓకేకును ఆర్డరివ్వాలనుకున్నప్పుడు... అది చాక్లెట్టా, వెనిల్లానా, బ్లాక్‌ఫారెస్టా, స్ట్రాబెర్రీనా, పైనాపిలా.. అంటూ రుచుల్ని చూసి ఎంచుకోవడంతోనే ఆగిపోవడంలేదు కేకు ప్రేమికులు. సందర్భం, కేకు కోసేవారి ఇష్టాయిష్టాలూ, డిజైనూ, రుచీ.. ఇలా అన్నింటికీ ప్రాధాన్యం ఇస్తున్నారు. దానికి తగినట్లుగా మాస్టర్ షెఫ్‌లూ, కేక్ నిపుణులూ ఎప్పటికప్పుడు కేకుల్లోనూ ప్రయోగాలు చేస్తూ వాటికి థీమ్‌లను సృష్టిస్తున్నారు. ఆ జాబితాలో ఇప్పటికే ప్రకృతి ప్రేమికులకోసం పచ్చని చెట్లూ, జలపాతాలూ, దీవులూ, సముద్రం... వంటి నమూనాలతో తయారు చేసిన కేకులు వచ్చేశాయి. వాటికి కొనసాగింపుగా తాజాగా ఈ 'స్నో-మౌంటెయిన్' థీమ్‌నూ తీసుకొచ్చారు. కొందరికి తోటపని అంటే ఇష్టం. మరికొందరికి ప్రయాణాలు చేయడం సరదా. వంటలు చేయడాన్ని హాబీగా ఎంచుకునేవారూ ఉన్నారు. చాలా తక్కువమంది మాత్రం రాక్‌క్లైంబింగ్, మౌంటెనీరింగ్, స్కీయింగ్ అంటూ సాహసాలు చేసేస్తుంటారు. ఆ సాహసాలే తమ అభిరుచులని చెబుతుంటారు. అలాంటివాళ్ల పుట్టినరోజు, పెళ్లిరోజు వచ్చినప్పుడు.... లేదా వాళ్లు సాధించిన విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్నప్పుడు.. వాళ్ల అభిరుచినీ ఇష్టాన్నీ ప్రతిబింబించేందుకే ఇలాంటి కేకుల్ని తయారుచేస్తున్నారు.

**ఏంటి ప్రత్యేకత అంటే...**

మంచుపర్వతాలు అనగానే... ఎత్తుగా కనిపించే చల్లని కొండలని ఎవరైనా టక్కున చెప్పేస్తారు. కానీ వాటి మధ్య నుంచి జాలువారే జలపాతాలూ, అక్కడక్కడా కనిపించే చెట్లూ, జంతువులూ... ఇలా ఆ పర్వతాల మధ్య ఎన్నెన్నో వింతలు ఉంటాయి. ఆ వింతల్నీ, విశేషాల్నీ ఆస్వాదిస్తూనే ప్రకృతి ప్రేమికులు మంచుకొండల్ని ఎక్కేందుకు ప్రయత్నిస్తారు, స్కీయింగ్ చేసేందుకూ ఆసక్తి చూపిస్తారు. లేదా సరదాగా ఆ కొండలమధ్య గడిపేస్తుంటారు. ఇదిగో ఆ ప్రకృతి అందాల్నీ, ఆ ప్రేమికుల అభిరుచుల్నీ మేళవించే ఈ కేకుల్ని డిజైను చేస్తున్నారు మాస్టర్ షెఫ్‌లు. పైవాటన్నింటితోపాటూ ఆ కొండలపైనుంచి ఎగిరే పక్షులూ అక్కడక్కడా తిరిగే పాండాలు, కొండలు కరిగి ప్రవహించే నీరూ.. వంటివన్నీ ఈ కేకుల తయారీలో చూపించేస్తున్నారు. అందుకు తగినట్లుగా ఫాండంట్, బటర్, క్రీమ్, ఫుడ్‌కలర్స్ వంటివన్నీ ఎంచుకుంటూ సహజత్వాన్ని తీసుకొస్తున్నారు. దాంతో ఈ కేకుల్ని చూసినవారెవరైనా 'వావ్.. ఇది నిజంగా కేకేనా లేక బొమ్మా అంటూ ఒక్కక్షణం ఆశ్చర్యపోవడం ఖాయం. కాబట్టి... ఈసారి స్నేహితుల్లో లేదా కుటుంబసభ్యుల్లో ఎవరిదైనా పుట్టినరోజు వస్తోందను కున్నప్పుడు... వాళ్లకు సాహసాలు చేయడం ఇష్టమని తెలిసినప్పుడు ఈ కేకును కానుకగా ఇచ్చి చూడండి. వాళ్లు ఆశ్చర్యానందాలతో ఉబ్బితబ్బిబ్బవుతారంటే నమ్మండి..!



# ఎఫ్‌డీ కంటే అధిక వడ్డీ..

## - పైగా పన్ను మినహాయింపు.. VPF ప్రయోజనాలివే..!




ఉద్యోగం చేస్తున్నవారందరికీ ఎంప్లాయిస్ ప్రావిడెంట్ గురించి తెలిసే ఉంటుంది. ఉద్యోగి మూల వేతనం నుంచి 12 శాతాన్ని ఉద్యోగి భవిష్య నిధి ఖాతాకు జమ చేస్తారు. అంతే మొత్తాన్ని సంస్థ జోడిస్తుంది. ఈ నిధిపై 2023-24 ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతం చొప్పున వడ్డీని ఈపీఎఫ్ఓ ఖరారు చేసింది. అంటే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ప్రస్తుతం బ్యాంకులు అందిస్తున్న అత్యధిక వడ్డీ కంటే ఇది ఎక్కువే. ఒకవేళ ఎఫ్‌డీ కంటే ఎక్కువ మొత్తంలో వడ్డీ అందుకుంటూ.. భవిష్యత్‌లో పెద్ద మొత్తం నిధిని సమకూర్చుకోవాలనుకునే వారికి వాలంటరీ ప్రావిడెంట్ ఫండ్ సరైన ఎంపిక అవుతుంది. ఇంతకీ ఏమిటీ వీపీఎఫ్? ఎలా జమ చేయాలి? ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.. ప్రభుత్వం అందిస్తున్న పథకాల్లో వీపీఎఫ్ కూడా ఒకటి. పేరుకు తగ్గట్టుగా ఇందులో జమ చేయడం పూర్తిగా స్వచ్ఛందం. ఉద్యోగి ఈపీఎఫ్ ఖాతాలోనే ఈ మొత్తం కూడా జమ అవుతుంది. అంటే నెలనెలా ఉద్యోగి పొదుపు చేసే మొత్తానికి అదనపు మొత్తాన్ని జమ చేయడానికి వీలు పడుతుంది. ఈపీఎఫ్ నిధికి వర్తించే వడ్డీనే దీనికీ వర్తిస్తుంది. వివిధ సంస్థల్లో పనిచేస్తున్నవారు ఈ ఆప్షన్‌ను వినియోగించుకోవచ్చు. గరిష్ఠంగా మూల వేతనం డీఏకు సమానంగా వీపీఎఫ్ మొత్తాన్ని జమ చేసేందుకు వెసులుబాటు ఉంటుంది. ఈపీఎఫ్ తరహాలోనే వీపీఎఫ్‌కూ ఐదేళ్ల లాకిన్ పీరియడ్ వర్తిస్తుంది. రిటైర్మెంట్, వైద్య అవసరాలు, గృహనిర్మాణం వంటి అవసరాలు ఏర్పడినప్పుడు ఈ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చు. వీపీఎఫ్‌తో ప్రయోజనాలు ఇవే.. అధిక వడ్డీ: వీపీఎఫ్‌లో సొమ్ము జమ చేయడం ద్వారా మంచి వడ్డీ పొందొచ్చు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఈపీఎఫ్ వడ్డీ 8.25 శాతంగా ఖరారైంది. అంతకుముందు ఏడాది 8.15 శాతంగా ఉంది. ఎప్పటికప్పుడు వడ్డీ రేట్లు మారినప్పటికీ.. ఈ వడ్డీ గత కొన్నేళ్లు 8 శాతానికి తగ్గడం లేదు. బ్యాంకులు అందించే ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పీపీఎఫ్‌తో (7.1%) పోలిస్తే ఇది ఎక్కువే. పన్ను మినహాయింపు: పబ్లిక్ ప్రావిడెండ్ ఫండ్‌లో జమ చేసిన మొత్తాలకు సెక్షన్ 80సి కింద మినహాయింపు ఉంటుంది. అంటే ఏడాదిలో రూ.1.5 లక్షల వరకు మినహాయింపు పొందొచ్చు. గృహరుణం లేని వారు వీపీఎఫ్ ఆప్షన్ ఎంచుకోవడం సరైన నిర్ణయం అవుతుంది. మెచ్యూరిటీపైనా పన్నుల్లేవ్: అత్యధిక రిటర్నులు ఇచ్చే పెట్టుబడి సాధనాల్లో మదుపు చేసేటప్పుడు వచ్చే మూలధన లాభాలపై పన్ను చెల్లించాలి. వీపీఎఫ్‌లో మదుపు చేస్తే పూర్తిగా పన్ను రహితం. దీర్ఘకాలంలో పెద్ద మొత్తం సమకూరిన నిధులను తీసుకునేటప్పుడు ఎలాంటి పన్నూ చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రభుత్వ హామీ: మ్యూచువల్ ఫండ్స్ లేదా ఈక్విటీ మార్కెట్లలో మెరుగైన రాబడి ఉండొచ్చు. అదే సమయంలో నష్టభయం కూడా ఉంటుంది. ఎంప్లాయిస్ ప్రావిడెండ్ ఫండ్ ఆర్గనైజేషన్‌కు ప్రభుత్వ మద్దతు ఉంటుంది కాబట్టి.. మనం జమ చేసే నిధికి ఎలాంటి ధోకా ఉండదు. జమ చేయడం సులువు: వీపీఎఫ్‌లో జమ చేయడం కూడా చాలా సులువు. హెచ్‌ఆర్ డిపార్ట్‌మెంట్‌ను కలిసి వీపీఎఫ్ ఎంత జమ చేయాలనుకుంటున్నారో తెలుపుతూ దరఖాస్తు చేసుకుంటే సరిపోతుంది. నెలనెలా ఆ మొత్తాన్ని మినహాయించుకుని మిగిలిన వేతనాన్ని మీ ఖాతాలో జమ చేస్తారు. పొదుపు అలవాటు: చేతికి సొమ్ములు వచ్చాక మదుపు చేయడం కొందరికి కుదరని పని. జీతం రాగానే ఆ మొత్తం ఇట్టే ఖర్చయిపోతుంది. అలాంటి వారు పొదుపును అలవాటుగా మార్చుకునేందుకు వీఎపీఎఫ్ పనికొస్తుంది. చివరిగా: వీపీఎఫ్‌లో జమ చేయడం వల్ల మీ చేతికొచ్చే నెలవారీ జీతం తగ్గుతుందనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. ఇంటి అవసరాలు తీరగా.. ఎంతమొత్తం పొదుపు చేయగలరో ముందే సమీక్షించుకోవాలి. మధ్యలో ఈఎంఐలో ఏదైనా కొనుగోలు చేయాల్సి వచ్చినా ఇంటి బడ్జెట్ దెబ్బతినకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

# టాటా గ్రూప్ నుంచి మరో ఐపీఓ?




టాటా గ్రూప్ మరో ఐపీఓకి సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. విద్యుత్తు వాహన తయారీ కంపెనీ 'టాటా ప్యాసింజర్ ఎలక్ట్రికల్ మొబిలిటీ లిమిటెడ్' ను పబ్లిక్ ఇష్యూకు తీసుకొచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా 1-2 బిలియన్ డాలర్ల వరకు సమీకరించొచ్చని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ 'బిజినెస్‌లైన్' వెల్లడించింది. వచ్చే ఆర్థిక సంవత్సరం లేదా 2025-26 తొలినాళ్లలో ఐపీఓ ఉండొచ్చని సమాచారం. టాటా మోటార్స్‌కు అనుబంధంగా పనిచేస్తున్న టీపీఈఎం దేశంలో అతిపెద్ద విద్యుత్తు వాహన తయారీ సంస్థగా కొనసాగుతోంది. నెక్సన్, టియాగో వంటి వాటిల్లో ఈవీ మోడళ్లను విక్రయిస్తోంది. ప్రస్తుతానికి ప్రయాణికుల వాహన విభాగంలో దేశీయంగా ఈ కంపెనీదే 80 శాతం మార్కెట్ వాటా. 2023 జనవరిలో అమెరికాకు చెందిన ప్రైవేట్ ఈక్విటీ కంపెనీ టీపీజీ నుంచి టీపీఈఎం 1 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. అప్పటికి కంపెనీ విలువ 9.5- 10 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. 2026 నాటికి రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలనే లక్ష్యంలో భాగంగా ఈ మొత్తం సమకూర్చుకుంది. 2023-24లో టాటా మోటార్స్ 53,000 విద్యుత్తు కార్లను విక్రయించింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో లక్ష వాహనాల వరకు అమ్ముడవుతాయని అంచనా. 2024 జనవరిలో కంపెనీ విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 69 శాతం పుంజుకొని 6,979 యూనిట్లకు చేరాయి. వచ్చే 3-4 ఏళ్లలో మొత్తం 10 విద్యుత్తు కార్లను తీసుకురావాలని యోచిస్తోంది. టాటా నెక్సాన్.ఈవీ ధర ఇప్పుడు రూ.14.49 లక్షల నుంచి ప్రారంభమవుతోంది. టియాగో.ఈవీ రూ.7.9 లక్షల నుంచి లభిస్తోంది. నెక్సాన్‌పై రూ.1.2 లక్షల వరకు తగ్గగా.. టియాగోపై రూ.70,000 వరకు రాయితీ ఇస్తోంది. గత ఏడాది టాటా టెక్ ఐపీఓకి వచ్చిన విషయం తెలిసిందే. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ గ్రూప్ నుంచి వచ్చిన పబ్లిక్ ఇష్యూ ఇది. అంతా ఊహించినట్లుగానే దీనికి భారీ స్పందన లభించింది. రూ.3042 కోట్ల సమీకరించేందుకు వచ్చిన ఈ ఇష్యూలో 4.5 కోట్ల షేర్లు సబ్‌స్క్రిప్షన్‌కు ఉంచగా.. 69.4 రెట్ల స్పందన లభించింది. ఒక్కో షేరు ఇష్యూ ధరను రూ.500గా నిర్ణయించగా.. స్టాక్ ఎక్స్ఛేంజీల్లో రూ.1,200 దగ్గర లిస్టయ్యింది. సోమవారం (2024 జనవరి 26) మధ్యాహ్నం 12:33 గంటలకు షేరు విలువ రూ.1,101 దగ్గర ట్రేడవుతోంది.

## ఈఎస్ఐ హాస్పిటల్ కొరకు సింగరేణి డిస్పెన్సరీ భవన స్థల పరిశీలన



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఆగస్టు.27/ అక్షరం న్యూస్:** కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఈఎస్ఐ హాస్పిటల్ కొరకు గత రెండున్నర సంవత్సరాల కాలం నుంచి అహర్నిశలు కృషి చేసిన పోరాటానికి ఫలితం లభించింది. సింగరేణి సంస్థ సీఎం డి బలరాం నాయక్ ఈఎస్ఐ హాస్పిటల్ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మార్గం సుగమం అయింది. ఇందులో భాగంగానే మంగళవారం సింగరేణి పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు వరప్రసాద్ , తిరుపతి అదేవిధంగా ఈఎస్ఐ వరంగల్ రీజినల్ ఆఫీసర్ యాదగిరి బృందం రామవరం ఏరియాలోని సింగరేణి డిస్పెన్సరీ భవనాన్ని స్థల పరిశీలన చేయడం జరిగింది. దానికి సంబంధించిన చిన్న చిన్న పనులు పూర్తి చేసి అతి త్వరలోనే ఈఎస్ఐ హాస్పిటల్ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం కొత్తగూడెం ఏరియా సెక్రెటరీ సాజిద్ , యూనియన్ సభ్యులు భాష బోయిన రవికుమార్, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను తనిఖీ చేసిన డిపిఓ



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 27(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వసతి గృహాలను జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహాల్లో సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్, గట్ల నర్సింగాపూర్ లోని ఎస్సి హాస్టల్, వంగరలోని ఎస్సి, ఎస్టి హాస్టళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆహార నాణ్యతను, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, వసతి గృహ పరిసరాల్లో పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, వంటశాలను పరిశీలించారు. విద్యార్థులు హాస్టల్లో ఎలాంటి సమస్య ఉన్నా మండల స్థాయి అధికారులతో పాటు తన దృష్టికి తేవాలని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని శ్రద్ధగా చదవాలని సూచించారు. ముల్కనూర్ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ లో ఏఎన్ఎం లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని ప్రిన్సిపల్ బండి కుమార్ డిపిఓ దృష్టికి తీసుకెళ్లారు. హాస్టల్లో వెంటనే ఏఎన్ఎం ను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు జంగం పూర్ణచందర్, గుడికందుల మధు, వినయ్ తదితరులు ఉన్నారు.

## జిఎం సెక్యూరిటీని సన్మానించిన ఆర్జీవన్ సెక్యూరిటీ బృందం



**జ్యోతి నగర్ ఆగస్టు 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** జిఎం సెక్యూరిటీ బిఆర్ దీక్షితులు ఈనెల 31వ తారీఖున పదవి విరమణ పొందుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆర్ జి వన్ కార్యాలయంలో ఆర్ జీవన్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఘనంగా బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. బిఆర్ దీక్షితులు సింగరేణిలో ఆయన సేవలు మర్చిపోలేనివని వక్తలు అభిప్రాయపడ్డారు. సెక్యూరిటీ విభాగంలో ఆయన విధి విధానాలు మార్గదర్శకంగా ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా దీక్షితులు మాట్లాడుతూ తన జీవిత చరమాంకంలో సెక్యూరిటీ విభాగంలో పనిచేసిన తృప్తి ఎంతో గొప్పదని అన్నారు. తన సర్వీసులో ఎంతోమంది తనను ప్రభావితం చేశారని, క్రమశిక్షణ పట్టుదల ఉంటే ఏ పరిశ్రమలోనైనా విజయం సాధించవచ్చు అని అన్నారు. సింగరేణి సంస్థ 100 సంవత్సరాల చరిత్రలో ఎంతోమంది గొప్ప వ్యక్తులను సృష్టించిందని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి సార్ , జూనియర్ ఇన్స్పెక్టర్ చంద శ్రీనివాస్ గారు,జమదార్ యాట ఓదెలు గారు, సెక్యూరిటీ గార్డ్స్ ఎస్ మల్లేష్, ఎం తిరుపతి, రాధాకృష్ణ, రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళశాలలోనే ఉత్తమ విద్య నోడల్ అధికారి షేక్ సలాం



**మద్నూర్ / ఆగస్టు 27(అక్షరం న్యూస్ – కామారెడ్డి ):** ప్రభుత్వ కళాశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన ఉత్తమ విద్య అందించే దిశగా ఇంటర్ మీడియాట్ బోర్డు దిశ నిర్దేశలను వ్యక్త పర్చడం జరుగుతుంది. మంగళవారం రోజున బాన్సువాడ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఇంటర్ మీడియట్ జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. కళశాలకు వచ్చిన నోడల్ అధికారికి నూతన ప్రిన్సిపాల్ అసద్ ఫరుఖ్, లెక్చరర్ల బృందం సభ్యులు విద్యార్థుల యొక్క తరగతి గదులు, విద్యార్థుల రోజు వారి హాజరు పట్టిక డిటైల్స్, ఇప్పటి వరకు చెప్పినటువంటి పాఠ్యంషాలను తెలియజేశారు. జిల్లా నోడల్ అధికారి సలాం దిశ నిర్దేషాలు ఇస్తూ లెక్చరర్లు విద్యార్థులపై ప్రత్యక దృష్టి వహించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠ్యంషాలను బోదించాలని కోరారు. ప్రవేటు కంటే దిటుగా విద్య అందించి విద్యార్థుల యొక్క ఉజ్వల భవిష్యత్తు కు పూనాది వేయాలని కోరారు. ఇంటర్ అడ్మిషన్ల సమయం ఇంకా ఉండటం తో అడ్మిషన్లు పెంపు కొరకు కృషి చేయాలనీ కోరారు. ఇంటర్ లో విద్యార్థులకు అత్యధిక మార్కులు, ఉత్తీర్ణత శాతం పేరుగే విధంగా ప్రణాళిక బద్దంగా కార్యాచరణ చేపట్టాలని కోరారు. విద్యార్థులకు పోటీతత్వ పరీక్షలకు సిద్ధం అయ్యే విధంగా రూపొందించాలని కోరారు. నోడల్ అధికారి సలాం కు శాలువా తో సన్మానం చేసి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళశాల ప్రిన్సిపాల్ అసద్ ఫరూక్, లెక్చరర్ల బృందం సభ్యులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీని అబాసుపాలు చేసేందుకే కవిత అరెస్టు

**- న్యాయమే గెలిచింది.... మద్యం పాలసీ ఒక బోగస్**
**- బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటై కేసులు... భయపడే ప్రసక్తే లేదు**
**మున్సిపల్ చైర్ పర్సన్: కాపు సీతాలక్ష్మి**
**- కవిత విడుదలపై కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబురాలు**



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఆగస్టు.27/ అక్షరం న్యూస్ :** మద్యం పాలసీ కేసు ఒక భోగస్ అని, అటువంటి కేసుల్లో అక్రమంగా ఎమ్మెల్సీ కవితను కుట్రపూరితంగానే అరెస్టు చేశారని మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆరోపించారు. మంగళవారం ఎమ్మెల్సీ కవితకు హైకోర్టులో బెయిల్ మంజూరుపై కొత్తగూడెం పట్టణంలో బిఆర్ఎస్ శ్రేణులు చైర్పర్సన్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి స్వీట్లు పంచి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీని, పార్టీ నాయకులపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఒక్కటై కుట్ర పూరితంగా కేసులు బనాయిస్తున్నారని, అందుకు నిదర్శనమే ఎమ్మెల్సీ కవిత అరెస్టు అని పేర్కొన్నారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని, బీజేపీ నాయకులు ఢిల్లీ లిక్కర్ కేసును సృష్టించారని, ఇది భోగస్ అని , కేసీఆర్ ను, బిఆర్ఎస్ పార్టీని అబాసుపాలు చేసేందుకే కవితను అరెస్టు చేశారని అన్నారు. అసలు సంబంధం లేకపోయినా కవితను అరెస్టు చేయడం జరిగిందని, అయినా న్యాయమే గెలిచిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాల నుంచి పుట్టిందని, కేసులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఏ పార్టీతో లాలూచీ పడాల్సిన అవసరం బీఆర్ఎస్ కు లేనే లేదని, బిఆర్ఎస్ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అంబుల వేణుగోపాల్, ప్రసాద్ బాబు, బీఆర్ఎస్ నేతలు తొగారు రాజశేఖర్, సంకుబాపన అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# 150 వీధి దీపాలు ఇప్పించిన ఎమ్మెల్యేకు కార్పొరేటర్లు కృతజ్ఞతలు



**జ్యోతి నగర్ ఆగస్టు 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** నగరంలో అవసరమైన చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి వీలుగా ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థ ద్వారా 90 వాట్ల సామర్థ్యం కలిగిన 150 విద్యుత్ దీపాలను ఇప్పించిన రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ కు నగర మేయర్ బంగి అనిల్ కుమార్ తో పాటు పలువురు కార్పొరేటర్లు కృతజ్ఞతలు తెలిపారు. రూ . 5 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన వీధి దీపాల మెటీరీయల్ ను మంగళ వారం మేయర్ , కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , ముస్తాఫా , బాల రాజ్ కుమార్ సమక్షంలో నగర పాలక సంస్థ కార్యాలయంలోని ఇంజనీరింగ్ ఎలెక్ట్రికల్ అధికారులకు ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో వీధి దీపాల నిర్వహణ భాద్యతలు చూస్తున్న ఇ ఇ ఎస్ ఎల్ సంస్థ కొత్త వీధి దీపాలను సరఫరా చేసే విషయంలో తాత్సారం చేస్తుండడంతో ఎం ఎల్ ఎ చొరవ తీసుకొని ప్రజల ఇబ్బంది తీర్చడానికి వీధి దీపాలు ఏర్పాటు చేయడానికై ఆర్ ఎఫ్ సి ఎల్ , ఎన్ టి పి సి సంస్థల ద్వారా మెటీరీయల్ ఇప్పించడం హర్షణీయమని అన్నారు. ఎం ఎల్ ఎ కోరిన వెంటనే స్పందించి వీధి దీపాలను అందించిన ఆర్ ఎఫ్ సి ఎల్ , ఎన్ టి పి సి సంస్థల అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త వీధి దీపాలు కొనుగోలు చేయడానికి నగర పాలక సంస్థ వద్ద అవసరమైన ఆదాయ వనరులు లేనందున మరిన్ని వీధి దీపాలను అందించి సహకరించాలని వారు కోరారు. ఈ సంధర్భంగా నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , పెద్దెల్లి ప్రకాష్ , ఆర్ ఎఫ్ సి ఎల్ సీనియర్ మేనేజర్ ( ఎలెక్ట్రికల్ ) అమోల్ సోనోరె , అసిస్టెంట్ మేనేజర్ ( హెచ్ ఆర్ ) అజయ్ , నగర పాలక సంస్థ అధికారులు మునీ%శే%దర్ , రాంజీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు బెయిలు మంజూరు చేసిన సుప్రీంకోర్టు

**- ఎవ్వరికి తలోగ్గకుండా న్యాయ పోరాటం - కడిగిన ముత్యంలా కవిత బయటకు**
**- ఎమ్మెల్సీ కవితకు బెయిలు మంజూరు - బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో సంబరాలు...**



**అక్షరంన్యూస్:** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వైయస్సార్ నగర్ కాలనీ లో ఉద్యమ నాయకురాలు, స్థానిక కార్పొరేటర్, జాగృతి జిల్లా మహిళా నాయకురాలు మేక లలిత యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవితక్కకు సుప్రీం కోర్టు బెయిలు ఇవ్వడంతో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుతూ, డప్పు సప్పుల్లా మధ్యలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్కకు సుప్రీం కోర్టు బెయిల్ ఇవ్వడంతో న్యాయ వ్యవస్థ ఇంకా బ్రతికే ఉన్నదని నిరూపించిందని, అందుకే మొదటి నుంచి మా సారు కెసిఆర్ కవిత అక్రమ అరెస్టును న్యాయపరంగానే ఎదుర్కొంటామని, ఎవరికీ తలగ్గొది లేదని కోర్టులను గౌరవిస్తూ న్యాయపోరాటం చేసాం ఫలితంగా ఈరోజు సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చిందని, అందుకు ఎంతో సంతోషంగా ఉందని, రేపు ఢిల్లీ నుంచి బయలుదేరి హైదరాబాదుకు రానున్న సందర్భంగా ఎమ్మెల్సీ కవితక్కకు భారీ ఎత్తున స్వాగతం చెపుతూ తీసుకువస్తామని లలిత యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో జవహర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గున్న సంధ్య, అహ్మద్ పాషా, ఉద్యమ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళ సమానత్వ దినోత్సవ వేడుకలు

**- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ని ఘనంగా సన్మానించిన అధ్యాపకులు**




**భద్రాద్రి కొత్తగూడెం/ పాల్వంచ/ ఆగస్టు 27/ అక్షరం న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), పాల్వంచలో "మహిళా సమానత్వ దినోత్సవ" వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మ మాట్లాడుతూ ఆడపిల్లలు దేనిలో తక్కువ కాకూడదు అన్ని రంగాల్లో ముందుండాలని బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తమ వంతు జాగ్రత్తలు పాటిస్తూ తల్లిదండ్రులకు సమాజానికి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఆడపిల్లలు 100% అక్షరాస్యత సాధించిన నాడే దేశంలో నిజమైన ప్రగతి సాధించినట్లు అని ఆమె అభిప్రాయపడ్డారు. ఆడపిల్లల రక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన నూతన చట్టాలను ప్రతి ఒక్కరు అధ్యయనం చేయాలని తద్వారా హక్కులను కాపాడుకోవాలని కోరారు. మహిళలు కూడా పురుషులతో సమానమని చాటి చెప్పేందుకే మహిళా సమానత్వ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని ఆమె సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె మాధవి మాట్లాడుతూ ఉమెన్ ఈక్వాలిటీ డే జరుపుకోవడానికి గల కారణాలు దీనివలన ఆడపిల్లలు ఎంతముందంజలో ఉన్నారో స్పష్టం అవుతుందని అన్నారు. విద్య వైద్య రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని ఆమె అన్నారు. మహిళా సమానత్వ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ ను తోటి అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డాక్టర్ టి అరుణకుమారి, డి రమేష్, డాక్టర్ కామేశ్వరరావు డాక్టర్ స్వరూప రాణి, ఎన్ శ్రీదేవి ,సిహెచ్ సౌమ్య ,దీపిక విమల మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కార్మిక రంగానికి సువర్ణ రాజు లేనిలోటు తీర్చలేనిది



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 27/ అక్షరం న్యూస్ :** పెయింటర్ రంగానికి ఆ సంఘం మాజీ అధ్యక్షులు సువర్ణ రాజు చేసిన సేవలు మరువలేనివని సువర్ణరాజులేని లోటు సిఐటియుకి తీర్చలేనిదని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి అన్నారు. అనారోగ్యంతో మంగళవారం మృతి చెందిన పెయింటర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు సువర్ణ రాజు మృతదేహానికి సిఐటియు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ పెయింటర్ల సంక్షేమం కోసం సువర్ణ రాజు అనేక రాజీలేని పోరాట నిర్వహించారని గుర్తు చేశారు. సువర్ణ రాజు తోపాటు తన సోదరుడు గుండ్ల బాబురావు సైతం సిఐటియు రంగానికి సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించారని అన్నారు. కార్మికుల కుటుంబాలకు సిఐటియు ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. సిఐటియు అనుబంధంగా పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలో అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించారని కార్మికులందరూ ఐక్యంగా ముందుకు సాగుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో సువర్ణరాజు కీలకపాత్ర పోషించారని ఈ సందర్భంగా నరసారెడ్డి అన్నారు. చిన్న వయసులోనే సువర్ణ రాజు అనారోగ్యంతో మృతి చెందటం ఎంతో బాధాకరమని సువర్ణ రాజు కుటుంబానికి సిఐటియు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారెల్లి సంతోష్ కుమార్ సిఐటియు నాయకులు జాకీర్ వేణు శాఖ సభ్యులు పుణ్యవతి గుండ్ల రాణి గణపతి అమ్మ సూరమ్మ సావిత్రమ్మ తోపాటు సిహెచ్ యు పెయింటర్స్ యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సువర్ణరాజు మృతదేహానికి నివాళులర్పించారు.

